

రంజాన్ వేళలు

ఇఫ్తార్ : గురువారం సా : 6.35 గం..

సహర్ : శుక్రవారం ఉ : 4.45 గం..

‘452 మంది సిబ్బంది’పై ఇంటెలిజెన్స్ ఆరా..

- బల్దియా కార్యాలయంలో వివరాల సేకరణ
- ఎవరి ద్వారా వచ్చారని కూపీ లాగుతున్న అధికారులు




వరంగల్ కార్పొరేషన్, ఏప్రిల్ 3 : వరంగల్ నగర పాలక సంస్థ పరిధిలో 452 మంది పీహెచ్ వర్కర్లు (ఔట్‌సోర్సింగ్) అడ్డదారిలో నియమించినట్టు ‘ఆంధ్రజ్యోతి’లో వచ్చిన కథనంతో ఇంటెలిజెన్స్, ఎస్‌బీ అధికారులు కూడా కదిలారు. మంగళ, బుధవారాల్లో నలుగురు నిఘావర్గం సిబ్బంది ఆరా తీశారు. అసలు వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌లో ఏం జరుగుతోంది? లంచాలు తీసుకుని 452 మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలు నింపిన వారెవరు? ప్రధాన పాత్ర పోషించిందెవరు? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్టు సమాచారం. అంతేకాకుండా ఇద్దరు ఇంటెలిజెన్స్ ఏఎస్‌ఐలు, ఇద్దరు కానిస్టేబుళ్లు బల్దియా కార్యాలయంలో పలు సెక్షన్‌లలో తిరిగి కూపీ లాగినట్టు తెలిసింది. రెండేళ్ల కిందట 452 మంది, రెండు నెలల కిందట మరో 32 మందిని నియమించినట్లు పక్కా అధారాలు సేకరించినట్టు సమాచారం. అంతే కాకుండా ఇటీవల బల్దియాలో మరణించిన వారిలో స్థానంలో మరొకరు, విధులకు డుమ్మా కొట్టిన వారి స్థానంలో తెలిసిన వారిని డబ్బు తీసుకుని నియమించినట్టు అధికారులు తెలుసుకున్నారు.

అనారోగ్య కారణమే ఆసరాగా..

బల్దియాలో అక్రమ ఉద్యోగ నియామకాలు, ఫిట్‌నెస్ లేని వారి స్థానంలో మరొకరి పేరు మార్పు, ఒకరికి బదులు మరొకరు విధులకు హాజరవుతున్నట్టు ఇంటెలిజెన్స్ సిబ్బంది తెలుసుకున్నారు. ఓ సంఘం నాయకుడు చక్రం తిప్పుతూ తన కుటుంబంలోనే పెద్దఎత్తున ఐడీలు ఇప్పించుకున్నట్టు తెలుసుకున్నారు. ఇంకా బల్దియా అధికారుల కనుసన్నల్లో ఎవరెవరు ఎక్కడెక్కడ పని చేస్తున్నారు? పని చేయకుండా బయోమెట్రిక్ వేలిముద్ర వేసి ఇతర వ్యాపారులు, రియల్ ఎస్టేట్, రాజకీయాలు చేస్తున్న వారు ఎవరెవరు? అని పలువురిని ప్రశ్నించినట్టు తెలిసింది. మాజీ ఎమ్మెల్యేలు, ప్రస్తుత ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధుల ఇళ్లలో పని చేసే వారు డ్రైవర్లు, పారిశుధ్య కార్మికులు ఉన్నట్టు అధికారులు గుర్తించినట్టు తెలిసింది. ఇంకా ఔట్ సోర్సింగ్ సిబ్బంది నియామక ప్రక్రియలో ఎవరు ఎంత తీసుకున్నారు? ఎవరి ద్వారా నియామకమయ్యారు? ప్రస్తుతం ఎక్కడ విధులు నిర్వర్తిస్తున్నారు? అనే కోణంలో వివరాలు సేకరించినట్టు తెలిసింది. ఇంకా బల్దియాలో జవాన్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు ఎవరి ద్వారా సిబ్బం ది నుంచి నెల వారిగా ఎంత వసూలు చేస్తారు? విధులు నిర్వర్తిస్తే ఎం త? రాకుంటే ఎంత? ఇంటికి బయోమెట్రిక్ మిషన్ తీసుకెళ్లి వేలిము ద్రలు వేయించుకుని జీతాలు చేయిస్తే ఎంత? అని కూపీ లాగినట్టు సమాచారం. కొందరు కార్మిక సంఘాల నాయకులు, శానిటేషన్ జవాన్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, సూపర్‌వైజర్లపై రాష్ట్ర ఇంటెలిజెన్స్ అధికారులకు రిపోర్టు పెట్టే పనిలో జిల్లా అధికారులు ఉన్నట్టు సమాచారం. బల్దియాలో పని చేస్తున్న కొందరు అధికారులపై ఏసీబీ (అవినీతి నిరోధక శాఖ) అధికారులు నిఘా వేసి వేటు వేయాలని నగర ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. కొద్ది రోజుల్లో ఏం జరుగుతుందో వేచి చూడాల్సిందే.

వరంగల్‌పై బీఆర్‌ఎస్ గురి!



(ఆంధ్రజ్యోతి ప్రతినిధి - వరంగల్)

వరంగల్ ఎంపీ అభ్యర్థి ఎంపికను సవాల్‌గా తీసుకున్న బీఆర్ఎస్.. బలమైన అభ్యర్థిని బరిలో దించి విజయంపై గురి పెట్టింది. అయితే కాంగ్రెస్, బీజేపీల నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థులు బీఆర్ఎస్ నుంచి వలస వెళ్లిన నేతలే కావటంతో.. వారిని ఢీ కొట్టే నేతనే ఎంపిక చేసే దిశగా అధినాయకత్వం కసరత్తు చేస్తోంది. ఇక అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయి నైరాశ్యంలో ఉన్న గులాబీ శ్రేణుల్లో కడియం ఎపిసోడ్ కసిని పెంచగా.. వరంగల్ స్థానంలో తమ సత్తా చాటాలని ఉవ్విళ్లూరుతున్నారు. ఈ క్రమంలో పలువురు నేతలు వరంగల్ బరిలో నిలిచేందుకు అధిష్ఠానంపై ఒత్తిడి తెస్తున్నారు. వరంగల్ సీటును చాలెంజ్‌గా తీసుకున్న గులాబీ నేతలు బలమున్న నేత కోసం అన్వేషిస్తున్నారు. స్థానికేతర నేతలు కూడా వరంగల్ టికెట్ కోసం ప్రయత్నాలు చేస్తుండటంతో సీటు ఎవరికి దక్కుతుందనే ఉత్కంఠ గులాబీ పార్టీలో నెలకొంది.

అభ్యర్థి ఎంపికపై కసరత్తు

వరంగల్ లోక్‌సభ స్థానం నుంచి బలమైన అభ్యర్థిని బరిలో దించాలనే ఆలోచనలో బీఆర్ఎస్ అధిష్ఠానం ఉంది. ఇప్పటికే కీలకమైన నేతలు కాంగ్రెస్, బీజేపీల్లోకి వెళ్లారు. అయితే నాయకులు పోయినంత మాత్రాన కేడర్ వెళ్లదని గులాబీ నేతలు నమ్ముతున్నారు. దీంతో పాటు కడియం శ్రీహరి ఎపిసోడ్‌ను ఎన్నికల అస్త్రంగా మలుచుకుని ఓట్ల వేటలో దిగాలనే ఆలోచనలో గులాబీ నేతలున్నారు. ఒకటో తేదీన వరంగల్ పర్యటనకు వచ్చిన హరీ‌ష్‌రావు ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలతో అభ్యర్థి ఎంపికపై చర్చించారు. నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సతీమణి, వరంగల్ జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న పేరును కొందరు నేతలు హరీ‌ష్‌రావు దృష్టికెళ్లారు. అయితే జనగామ ఎమ్మెల్యేతో పాటు మరికొందరు నేతలు మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్యను పోటీలో దించేతే టఫ్ ఫైట్ ఉంటుందని సూచించారు. వీరితో పాటు తెలంగాణ ఉద్యమకారులైన జోరిక రమేష్, బోడా డిన్నా, సిరిమిల్ల సదానందం, నిరంజన్ తదితరులు కూడా టికెట్ ఆశిస్తున్నారని హరీ‌ష్‌రావు దృష్టికి తీసుకెళ్లారు. అయితే ఉద్యమకారులకు భవిష్యత్తు మంచి అవకాశాలు కల్పిస్తామని, ఈసారి వరంగల్ ఎన్నికలను చాలెంజ్‌గా తీసుకుంటున్నామని, అంగ బలంతో పాటు ఆర్థికంగా బలమైన నేతను బరిలో దించాలని అధిష్ఠానం ఆలోచనగా హరీ‌ష్‌రావు చెప్పినట్లు సమాచారం. మరోవైపు మాజీ సీఎం కేసీఆర్ సైతం వరంగల్‌పై ఫోకస్ చేశారు. మంగళవారం నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ వినయ్‌భాస్కర్, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిలతో ఫోన్‌లో మాట్లాడి.. టికెట్ విషయమై చర్చించినట్లు సమాచారం. అయితే స్థానికేతరులైన మాజీ ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, బాల్క సుమన్ కూడా వరంగల్ టికెట్ అడుగుతున్నట్టు తెలుస్తుండగా.. వరంగల్ స్థానం నుంచి పోటీ చేసిన స్థానికేతరులు ఇప్పటి వరకు ఎవరు గెలువలేదని, స్థానికులకే టికెట్ ఇవ్వాలని వరంగల్ జిల్లా ప్రతినిధులు కేసీఆర్‌ను కోరినట్టు తెలిసింది. దీంతో ఒకటి రెండు రోజుల్లో వరంగల్ అభ్యర్థిని ఖరారు చేస్తామని కేసీఆర్ నేతలకు హామీ ఇచ్చినట్లుగా తెలిసింది. మొత్తానికి పెద్ది స్వప్న లేదంటే తాటికొండ రాజయ్యలల్లో ఒక్కరు టికెట్ ప క్కా అనే చర్చ గులాబీ పార్టీ నేతల నుంచి వినిపిస్తోంది.

బలమైన అభ్యర్థిని నిలిపేందుకు తీవ్ర కసరత్తు

- రోజురోజుకూ పెరుగుతున్న ఆశావహుల సంఖ్య
- నేతలకు సవాల్‌గా మారిన ఎంపిక
- ప్రత్యేక దృష్టి పెట్టిన కేసీఆర్, హరీ‌ష్‌రావు
- పరిశీలనలో పెద్ది స్వప్న తాటికొండతో పాటు ఐదారుగురి పేర్లు
- సామాజిక సమీకరణలపై లెక్కలు వేస్తున్న అధినాయకత్వం

కుల సమీకరణలపై ఫోకస్

వరంగల్ ఎంపీ స్థానం ఎస్సీ రిజర్వుడు కావటంతో కుల సమీకరణలపై గులాబీ పార్టీ లెక్కలు వేస్తోంది. 18లక్షలకు పైగా ఓట్లున్న వరంగల్ పార్లమెంట్ పరిధిలో దళితుల ఓట్లు సుమారు ఐదు లక్షల వరకు ఉన్నాయి. వీటిలో అత్యధికంగా మాదిగ సామాజిక వర్గం ఓట్లే, ఆ తరువాత మాల సామాజిక వర్గం ఓట్లున్నాయి. అయితే ఇప్పటికే బీజేపీ మాదిగ సామాజిక వర్గం నేతకు టికెట్ ఇవ్వగా, కాంగ్రెస్ మాదిగ సామాజిక వర్గంలోని ఉప కులానికి చెందిన మహిళ నేతకు టికెట్ ఇచ్చారు. దీంతో బీఆర్ఎస్ ఏ వర్గం వైపు మొగ్గు చూపుతుందనే ఉత్కంఠ పార్టీలో నెలకొంది. మాల సామాజిక వర్గం నుంచి పెద్ది స్వప్న, మాదిగ సామాజిక వర్గం నుంచి తాటికొండ రాజయ్య పేర్లు పరిశీలనలో ఉన్నాయి. వీరితో పాటు మరో ఐదారుగురి పేర్లను కూడా అధిష్ఠానం పరిశీలిస్తోంది. ఇప్పటికే బీజేపీ, కాంగ్రెస్ మాదిగ సామాజిక వర్గం నుంచి టికెట్ ఇవ్వగా, బీఆర్ఎస్ కూడా అదే సామాజిక వర్గం నుంచి టికెట్ ఇస్తుందా లేక మాల సామాజిక వర్గం నుంచి టికెట్ ఇస్తుందా అనే చర్చ పార్టీలో జరుగుతోంది. మొత్తానికి గులాబీ పార్టీలో టికెట్ల పంచాయితీ తెరపైకి రావటంతో ఎవరికి దక్కుతుందో అనే ఉత్కంఠ పార్టీలో కనిపిస్తోంది.

కడియం ఎపిసోడ్‌తో శ్రేణుల్లో పెరిగిన కసి

తెలంగాణ ఉద్యమానికి మొదటి నుంచి వెన్నుదన్నుగా ఉన్న వరంగల్‌లో 2014, 2016 ఉప ఎన్నికతో పాటు 2019లో వరుసగా మూడుసార్లు బీఆర్ఎస్ గెలిచింది. దీంతో వరంగల్‌లో కొద్దిగా కష్టపడితే గెలిచే అవకాశం ఉందని బీఆర్ఎస్ భావిస్తోంది. ఈ సమీకరణలతోనే స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కుమార్తె కడియం కావ్యకు మార్చి 13న టికెట్ ఖరారు చేశారు. అయితే అనూహ్యంగా కావ్య బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరటం, ఆ పార్టీ నుంచి ఎంపీ అభ్యర్థిగా ప్రకటన రావటం చకచకా జరిగిపోయాయి. దీంతో గులాబీ శ్రేణుల్లో ఆగ్రహావేశాలు వ్యక్తం అవుతున్నాయి. ఇటీవల హన్మకొండలో జరిగిన బీఆర్ఎస్ పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశంలో కార్యకర్తలు కడియం తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కడియం పార్టీకి వెన్నుపోటు పొడిచారనే భావనలో గులాబీ శ్రేణులున్నాయి. దీంతో వచ్చే ఎన్నికల్లో కడియంపై ప్రతీకారం కోసం బీఆర్ఎస్ కార్యకర్తలు కదనోత్సహంతో ఉన్నట్లుగా ఆ సమావేశంలో వ్యక్తమైంది. గత అసెంబ్లీ ఎన్నిల్లో ఓడిపోయి నైరాశ్యంలో ఉన్న గులాబీ కార్యకర్తలకు కడియం ఎపిసోడ్ బూస్టింగ్ ఇచ్చిందనే చర్చ జరుగుతోంది. దీనికి తోడు వరంగల్ ఎంపీ సీటుపై మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీ‌ష్‌రావు ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. ఈ క్రమంలోనే కేడర్‌లో జోష్ నింపేందుకు గత ఆదివారం జనగామ జిల్లాలోని దేవరుప్పుల మండలంలో వరి పంటలను పరిశీలించేందుకు కేసీఆర్ పర్యటించగా, మరుసటి రోజు సోమవారం మాజీ మంత్రి హరీ‌ష్‌రావు కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేసి ఎన్నికలకు కేడర్‌ను సన్నద్ధం చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. కీలక నేతల పర్యటనలతో శ్రేణుల్లో జోష్ కనిపించడంతో పాటు కడియం శ్రీహరి ఎపిసోడ్‌తో మనస్తాపం చెందిన కార్యకర్తలు మరింత కసితో పనిచేసి గులాబీ జెండా ఎగురవేస్తామంటూ సవాళ్లు విసురుతున్నారు.

పీపుల్స్‌వార్ బారి నుంచి కడియంను కాపాడింది నేనే..

- ఇతరుల ఎదుగుదలను ఓర్వలేని వ్యక్తి శ్రీహరి
- ఆయన మాదిగ వ్యతిరేకి
- లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకే సంపూర్ణ మద్దతు
- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ



7

మంద కృష్ణ మాదిగ బీజేపీ ఏజెంట్

- దేశంలో ఆ పార్టీ నియంతృత్వాన్ని అడ్డుకుందాం..
- బీఆర్ఎస్ పరోక్షంగా బీజేపీకి మద్దతు పలుకుతోంది..
- కావ్య గెలుపునకు సీపీఐ నాయకులు సహకరించాలి
- కాంగ్రెస్ వరంగల్ లోక్‌సభ ఇన్‌చార్జ్ రేవూరి ప్రకాశ్‌రెడ్డి
- సీపీఐ మద్దతు కోరిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



7

బీజేపీతో కాంగ్రెస్ లోపాయికారి ఒప్పందం

- కరీంనగర్‌కు బండి సంజయ్ చేసిన అభివృద్ధి శూన్యం
- తెలంగాణ సమస్యలపై పార్లమెంట్‌లో కొట్లాడుతా..
- కరీంనగర్ లోక్‌సభ బీఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్



7



అమ్మవారికి పూజలు చేస్తున్న మల్లు నందిని

భద్రకాళిని దర్శించుకున్న ప్రముఖులు

వరంగల్ కల్చరల్, ఏప్రిల్ 3 : వరంగల్‌లోని చారిత్రక భద్రకాళి అమ్మవారిని పలువురు ప్రముఖులు బుధవారం దర్శించుకున్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని ఆలయానికి చేరుకుని తొలుత ప్రదక్షిణలు చేశారు. అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు ఆశీర్వచనం చేసి అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఆమె వెంట కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి-జ్యోతి దంపతులు భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. చల్లా దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. అలాగే ప్రావిడెంట్ ఫండ్ రీజినల్ కమిషనర్ గణేష్‌కుమార్ అమ్మవారిని దర్శించుకున్నారు. నిజామాబాద్ డివిజన్‌కు చెందిన గణేష్‌కుమార్ ఉదయమే అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి తీర్థప్రసాదాలు, చిత్రపటాన్ని రీజినల్ కమిషనర్‌కు అందజేశారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాకు చెందిన ప్రావిడెంట్ ఫండ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలంతా సంతోషంగా ఉండాలి

- రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ
- ఎస్ఆర్ఆర్ తోటలో కొనసాగుతున్న బొడ్రాయి ఉత్సవాలు

ఏకశిలనగర్(వరంగల్), ఏప్రిల్ 3 : గ్రామ దేవతల ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆకాంక్షించారు. నగరంలోని 32వ డివిజన్ ఎస్ఆర్ఆర్ తోటలో నిర్వహిస్తున్న గ్రామ దేవత(బొడ్రాయి) ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు బుధవారం వైభవంగా పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలకు మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా హాజరు కాగా, ఉత్సవ కమిటీ బాధ్యులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలంతా కలిసి బొడ్రాయి ఉత్సవాలు నిర్వహించుకోవడంతో పండుగ వాతావరణం కనిపిస్తుందన్నారు. దుష్ట శక్తులు రాకుండా ప్రజలంతా అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని బొడ్రాయిని ప్రతిష్ఠాపన చేసుకుంటున్నామన్నారు. ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్న కమిటీ బాధ్యులను మంత్రి అభినందించారు. అనంతరం మంత్రిని ఘనంగా సత్కరించారు.



బొడ్రాయి వేడుకల్లో మాట్లాడుతున్న మంత్రి కొండా సురేఖ

ఉత్సవాల్లో భాగంగా ప్రతిష్ఠాపనాచార్యులు బ్రహ్మశ్రీ పోలోజు భాస్కరాచార్యులు, వేద బ్రాహ్మణులు పాలకుర్తి ఆంజనేయ శర్మ, పత్రిరామ్ శర్మ చేతుల మీదుగా ఉపనిషత్, వేద పారాయణం, మూల మంత్రానుష్ఠాన హవనములు, పలు వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. విగ్రహాలను ప్రత్యేక రథంపై మంగళ వాయిద్యాలతో ఊరేగించారు. సాయంత్రం ధాన్యాది, ఫల పుష్పాదివాసం కార్యక్రమాల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు పల్లం పద్మరవి, ముష్కమల్ల అరుణ సుధాకర్, బొడ్రాయి కమిటీ అధ్యక్షుడు తాటిపాముల భిక్షపతి, ప్రధాన కార్యదర్శి చిలువేరు రవీందర్, పరదేశి రాజేష్, బండారి పూర్ణచందర్, హరికృష్ణ, కొండా సుధాకర్, చిలువేరు రాజేందర్, ఊరుకొండ సతీష్, బండి కుమారస్వామి, కత్తెరశాల వేణుగోపాల్, బెజ్జాల శ్రవణ్, ఆడెపు జగన్, బైరి ప్రతాప్, వలుపదాసు మధు పాల్గొన్నారు.

నేడు ప్రతిష్ఠాపన

ఉత్సవాల్లో భాగంగా వేద బ్రాహ్మణులు గురువారం ఉదయం 9 గంటల 10 నిమిషాలకు భూలక్ష్మి, శ్రీలక్ష్మి నాభిశిల(బొడ్రాయి) విగ్రహాలను పోలోజు భాస్కరాచార్యుల చేతుల మీదుగా ప్రతిష్ఠించనున్నారు. అనంతరం గ్రామ ప్రజలకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నారు. రాత్రి 11 గంటలకు గ్రామ దిగ్బంధనం చేసి రాత్రి రాకపోకలను నిలిపివేయనున్నారు. ప్రతిష్ఠాపనకు అవసరమైన ఏర్పాట్లలో కమిటీ బాధ్యులు నిమగ్నమయ్యారు.



మిర్చి యార్డులో ఆందోళనకు దిగిన క్లీనింగ్ కార్మికులు

మిర్చి యార్డులో నిలిచిన కాంటాలు

- యార్డును శుభ్రం చేయకపోవడంతో కార్మికుల ఇబ్బందులు

వరంగల్ వ్యవసాయం, ఏప్రిల్ 3 : వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ మిర్చి యార్డులో బుధవారం సుమారు అర్ధగంట పాటు కాంటాలు నిలిచిపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మిర్చి యార్డును ప్రతి రోజు శుభ్రం చేయకపోవడంతో మిర్చి రేణువులు, దుబ్బ, ధూళి పేరుకుపోయి గాలికి రైతులు, కార్మికుల కళ్లల్లో పడడంతో పనిచేయలేక ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని రోజులుగా అధికారులకు చెబుతున్నా యార్డును శుభ్రం చేయకపోవడం మూలంగా తాము పనిచేయలేక పోతున్నామంటూ కార్మికులు విధుల నుంచి తప్పుకున్నారు. దీంతో మార్కెట్ అధికారులు కార్మికులతో మాట్లాడి ప్రతి రోజు యార్డును శుభ్రం చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో తిరిగి పనిలోకి వెళ్లారు.

నెట్‌వర్క్ సమస్యతో దడవాయిల ఆందోళన

మార్కెట్‌కు అమ్మకానికి వచ్చిన ప్రతీ బస్తాను తూకం వేసి వివరాలను పీవోఈఎస్ మిషన్‌లో దడవాయిలు నమోదు చేయాలి. అయితే మార్కెట్‌లో ఉన్న పీవోఈఎస్ మిషన్లను జియో నెట్‌వర్క్‌తో అనుసంధానం చేశారు. అప్పుడప్పుడు నెట్‌వర్క్ సమస్యలు తలెత్తుతుండడంతో బస్తాలు తూకం వేయడంలో జాప్యం జరుగుతోంది. దడవాయిలు మార్కెట్ అధికారులకు రెండేళ్లుగా మొరపెట్టుకుంటున్నా సమస్య పరిష్కారం కాకపోవడంతో బుధవారం అర్ధగంట పాటు ఆందోళనకు దిగారు. అటు యార్డు క్లీనింగ్, ఇటు దడవాయిల ఆందోళనతో గంట పాటు కాంటాలు నిలిచి మిర్చి కొనుగోళ్లలో జాప్యం జరిగింది. మార్కెట్ అధికారులు కల్పించుకుని సమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో తిరిగి కొనుగోళ్లు జరిగాయి.

ఈవీఎంల ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

వరంగల్ కలెక్టరేట్, ఏప్రిల్ 3 : వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎంల మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ప్రావీణ్య తెలిపారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నియోజకవర్గాల వారీగా వరంగల్ తూర్పు, నర్సంపేట, వర్ధన్నపేటకు కేటాయించిన బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వీవీ ప్యాట్ల మొదటి ర్యాండమైజేషన్‌ను బుధవారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరంగల్ తూర్పు, వర్ధన్నపేట, నర్సంపేట అసెంబ్లీ నియోజకవర్గాలకు 792 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి మొత్తం బ్యాలెట్ యూనిట్లు 1,808, కంట్రోల్ యూనిట్స్ 1,029, వీవీ ప్యాట్స్ 1,172 మొదటి విడత ర్యాండమైజేషన్‌లో ఎన్నికల నిబంధనల మేరకు కేటాయించినట్లు తెలిపారు. లోక్‌సభ ఎన్నికల నిర్వహణలో నాలుగు జిల్లాల రేట్‌చార్ట్‌లను రూపొందించి సంబంధిత జిల్లాలకు పంపించడం జరిగిందన్నారు. త్వరలో పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని 7 అసెంబ్లీ సెగ్మెంట్లకు ఒకే ధరల పట్టికను ధృవీకరించి రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందించనున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో జీడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీఆర్‌వో శ్రీనివాస్, ఆర్డీవో కృష్ణవేణి, జిల్లా నోడల్ అధికారులు, ఎన్నికల పర్యవేక్షకులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎన్నికల కంట్రోల్ రూమ్ తనిఖీ

వరంగల్ కలెక్టరేట్ : ఎన్నికల నిర్వహణ ప్రక్రియ పర్యవేక్షణ కోసం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ఎన్నికల కంట్రోల్ రూమ్‌ను వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ప్రావీణ్య బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా యంత్రాంగం చర్యలు తీసుకోవాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో వ్యయ ఖర్చులు, ప్రకటనలు, ప్రచార కార్యక్రమాలు ఇతర అంశాలను పరిశీలించేందుకు ఏర్పాటు చేసిన ఎంపీసీ, ఎఫ్ఎస్‌టీ, వీఎస్‌టీ, వీవీటీ, ఎస్ఎస్‌టీ బృందాలు సమర్థవంతంగా పనిచేయాలని తెలిపారు. అన్ని విభాగాల నోడల్ బృందాలు సమన్వయంతో నివేదికలు సకాలంలో ఎలక్షన్ కమిషన్‌కు సమర్పించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కంట్రోల్ రూమ్‌కు వచ్చే ఫిర్యాదులు, చేపడుతున్న చర్యలను పరిశీలించారు. సి-విజిల్ యాప్, 1950 టోల్‌ఫ్రీ నెంబర్ ద్వారా వస్తున్న ఫిర్యాదుల పరిష్కార వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు సి-విజిల్ యాప్ ద్వారా 2 ఫిర్యాదులు, 1950 టోల్‌ఫ్రీ నెంబర్ ద్వారా 25, నేషనల్ గ్రీవెన్స్ సర్వీస్ పోర్టల్ ద్వారా 162 ఫిర్యాదులు స్వీకరించి పరిష్కరించినట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. స్వీకరించిన ప్రతీ ఫిర్యాదును సంబంధిత అధికారి ద్వారా సకాలంలో పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఎన్నికల అధికారి ప్రావీణ్య సూచించారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో రామిరెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ అధికారి పుష్పలత, కలెక్టరేట్ ఏవో శ్రీకాంత్, ఇ డిస్ట్రిక్ట్ మేనేజర్ రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎన్నికల అధికారి ప్రావీణ్య

అంతరాయాల్లేని విద్యుత్ సరఫరా ఉండాలి

- 132 కేవీ సబ్‌స్టేషన్ల పనులు పూర్తి చేయాలి
- టీఎస్ ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి



వివరాలు : 8లో..

SHATTERING RECORDS అట్లుంటది మనతోని **నేడే** చూడండి




దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.15,2.30,6.00,9.15

SVC ఈశ్వర్ 70ఎంఎం - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00	SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.15,9.30
SVC సంగీత 70ఎంఎం - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.00	SVC శివశక్తి 70ఎంఎం ఎ/సి - కాప్రా 11.15,2.30,6.15,9.30
శ్రీసాయిరాం 70ఎంఎం - మల్కాజిగిరి 11.15,2.30,6.15,9.30	గోకుల్ 70ఎంఎం ఎ/సి - ఎర్రగడ్డ 11.15,2.30,6.15,9.30

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 8.00,8.00,8.00,8.00,10.15,10.25, 1.10,3.45,4.10,6.20,8.55,11.30
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 9.30,10.30,10.50,1.25,1.40 4.25,7.15,7.30,10.20,10.35
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.50,1.50,4.50,7.50,10.50
జిఎస్ఎమ్ - మలక్‌పేట 10.00,11.00,2.00,5.00,8.00,11.00
నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.00,11.00,2.00,5.00,8.00,11.00
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 11.00,2.00,5.00,8.00,11.00
మంజీరామాల్ - కూకట్‌పల్లి 11.00,1.55,4.50,7.45,10.40
సినిమాస్ - బాలానగర్ 10.00,1.00,4.00,7.00,10.00
సినిమాస్ - చందానగర్ 11.00,2.00,5.00,8.00,11.00
సినీటౌన్ - మియాపూర్ 10.30,1.30,4.30,7.30,10.30
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.30,1.30,4.30,7.30,10.30

రేపే బ్రహ్మాండమైన విడుదల
అన్ని థియేటర్లలో అడ్వాన్స్ బుకింగ్ ఇవ్వబడును



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.30,6.00,9.30

SVC ఈశ్వర్ 70ఎంఎం - అత్తాపూర్ 11.00,2.30,6.00,9.30	SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.30,2.30,6.30,9.30
SVC సంగీత 70ఎంఎం - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.15	SVC శివశక్తి 70ఎంఎం ఎ/సి - కాప్రా 11.15,2.30,6.00,9.30
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15	శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.15,2.30,6.15,9.30

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 8.00,8.00,8.00,8.00,8.00,11.00, 11.45,12.45,2.00,2.45,3.45, 5.00,7.35,8.00,10.35,11.00
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 9.15,9.35,10.15,12.30,12.50, 3.45,4.05,7.00,7.20,10.15,10.35
జిఎస్ఎమ్ - మలక్‌పేట 9.00,9.20,11.45,12.25,12.45,3.10, 3.50,4.10,6.35,7.15,7.35,10.40,11.00
నెక్లెస్ సత్య - కవాడిగూడ 9.20,10.00,11.40,12.45,1.25, 4.10,7.00,7.35,10.30,11.00
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 9.40,1.00,4.20,7.40,11.00
సినిమాస్ - బాలానగర్ 9.40,1.00,2.00,4.20,7.40,11.00
సినిమాస్ - చందానగర్ 9.40,1.00,4.20,7.40,11.00
సినీటౌన్ - మియాపూర్ 9.55,1.20,4.05,7.45,11.00

రేపే బ్రహ్మాండమైన విడుదల



ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.10am
ఏషియన్ సినీ ప్లానెట్ - కొంపల్లి 10.55am
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.15pm
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 1.15pm
జె.పి.సినిమాస్ - చందానగర్ 7.15pm

ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	ఎం.పి మాల్ - కాచిగూడ	సినిమాస్ - బాలానగర్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	జిఎస్ఎమ్ - మలక్‌పేట	సినిమాస్ - చందానగర్
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	నెక్లెస్ సత్య - కవాడిగూడ	లక్ష్మీనరసింహ - మియాపూర్
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	మంజీరామాల్ - కూకట్‌పల్లి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
PVR గలేరియా - పంజాగుట్ట	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	మూవీటైమ్ - అమీర్‌పేట
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	మంత్రామాల్ - అత్తాపూర్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
PVR పివిఆర్ - ఎర్రమంజిల్	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	టివోలి - సికింద్రాబాద్
PVR పివిఆర్ - ముసారాంబాగ్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PVR అట్రియమ్ - గచ్చిబౌలి	ఏషియన్ రాధిక - కాప్రా	షా షహెన్‌షా - చింతల్
PVR ఎస్2 నోము - మల్లాపూర్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	మూవీమ్యాక్స్ - మౌలాలి

PVR ఎస్2 - వరంగల్	అలంకార్ 70 - సూర్యాపేట	అశ్విని ఎ/సి - తొర్రూర్	వెంకటేశ్వర - మంచిర్యాల
తిరందాజ్ - కరీంనగర్	శ్రీనివాస ఎ/సి - జగిత్యాల	భువనేశ్వరి ఎ/సి - విజా	రంగ 70ఎంఎం - వనపర్తి
PVR వేణు - నిజామాబాద్	తిరుమల ఎ/సి - గజ్వేల్	శ్రీనివాస 70 - నర్సాపూర్	పరమేశ్వరి - కొత్తగూడెం
AM తిరుమల - మహబూబ్‌నగర్	బృందావన్ 70 - ఆర్మూర్	భవాని 70 - కొత్తకోట	వెంకటరమణ - జడ్చర్ల
PVN సినిమా - నల్గొండ	నేషనల్ ఎ/సి - కల్వకుర్తి	మ్యాటినీలోక - గోదావరిఖని	

NTR CINEMAS - 90301 61717

ఈనెల 6న బ్రహ్మాండమైన విడుదల
సందీప్ కిషన్, లావణ్య త్రిపాఠి, జాకీష్రాఫ్
నటించిన సైన్స్ ఫిక్షన్ చిత్రం



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

AMB ఎ.ఎం.బి సినిమాస్ - గచ్చిబౌలి 1.15pm
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 7.20pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 4.30pm
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 1.25pm
జె.పి.సినిమాస్ - చందానగర్ 7.20pm

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఎం.పి మాల్ - కాచిగూడ	సినిమాస్ - బాలానగర్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	జిఎస్ఎమ్ - మలక్‌పేట	సినిమాస్ - చందానగర్
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	నెక్లెస్ సత్య - కవాడిగూడ	లక్ష్మీనరసింహ - మియాపూర్
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	మంజీరామాల్ - కూకట్‌పల్లి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
PVR గలేరియా - పంజాగుట్ట	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	మూవీటైమ్ - అమీర్‌పేట
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	మంత్రామాల్ - అత్తాపూర్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
PVR పివిఆర్ - ఎర్రమంజిల్	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	టివోలి - సికింద్రాబాద్
PVR పివిఆర్ - ముసారాంబాగ్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PVR అట్రియమ్ - గచ్చిబౌలి	ఏషియన్ రాధిక - కాప్రా	షా షహెన్‌షా - చింతల్
PVR ఎస్2 నోము - మల్లాపూర్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	మూవీమ్యాక్స్ - మౌలాలి

PVR ఎస్2 - వరంగల్	PVR పివిఆర్ - ఆర్మూరు	ఊర్వశి ఎ/సి - గోదావరిఖని
తిరుమల 70 - కరీంనగర్	AM తిరుమల - మహబూబ్‌నగర్	శ్రీరాము 70ఎంఎం - జగిత్యాల
నటరాజ్ - నిజామాబాద్	శ్రీకృష్ణ 70 - మహబూబ్‌నగర్	అలంకార్ 70ఎంఎం - సూర్యాపేట
గీతా - నిజామాబాద్	విట్రోస్ సినీప్లెక్స్ - మిర్యాలగూడ	విష్ణురాం సినిమాస్ - కోదాడ
PVR వేణు - నిజామాబాద్	దర్శన్ 70ఎంఎం - కామారెడ్డి	మరియు మీ అభిమాన థియేటర్లలో

SBK FILMS - 9849761038/9652052424

రేపే బ్రహ్మాండమైన విడుదల
From the Director of Dorasani



సప్తగిరి 70ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00am | తార్నాక - ఐసిఐఎల్ 11.00,2.00,6.00,9.00

AMB ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.30am	లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 2.40pm
సత్యం - అమీర్‌పేట్ 4.15pm	ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.00am
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.20,10.30	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 4.30pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 2.05,10.05	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.45am
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 5.35pm	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 7.30pm
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 11.15,4.50	ఏషియన్ రాధిక - కాప్రా 7.30pm
PVR గలేరియా - పంజాగుట్ట 10.35,8.15	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.30am
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 1.55,8.05	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 1.30pm
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 1.40,10.50	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.00,8.00
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 11.05,4.50	సినిమాస్ - బాలానగర్ 1.00,8.00
PVR ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి 5.15pm	సినిమాస్ - చందానగర్ 1.00,8.00
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 1.55,8.05	సినీటౌన్ - మియాపూర్ 5.35pm
PVR ఎస్2 నోము - మల్లాపూర్ 5.15pm	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 5.35pm
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	జిపిఆర్ - కూకట్‌పల్లి 10.45am
ఎం.పి మాల్ - కాచిగూడ	మూవీటైమ్ - అమీర్‌పేట 4.00pm
జిఎస్ఎమ్ - మలక్‌పేట	ఎస్ఎల్ఎన్ - గచ్చిబౌలి 1.30pm
నెక్లెస్ సత్య - కవాడిగూడ	స్కైమాల్ - సనత్‌నగర్ 4.30pm
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	టివోలి - సికింద్రాబాద్
మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.15pm	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 9.15pm	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
మంత్రామాల్ - అత్తాపూర్ 5.10pm	షా షహెన్‌షా - చింతల్
సుధా - శాలిబండ 8.00pm	మూవీమ్యాక్స్ - మౌలాలి
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 5.00pm	జె.పి.సినిమాస్ - చందానగర్ 10.20pm

PVR ఎస్2 - వరంగల్	SVC గోల్డ్ - మంచిర్యాల	నటరాజ్ - నిజామాబాద్	శ్రీరాము ఎ/సి - జగిత్యాల
శ్రీదేవి - హన్మకొండ	SVC మల్టీప్లెక్స్ - గద్వాల్	PVR జెఆర్‌మాల్ - ఆర్మూర్	శాంతమహల్ - తాండూర్
శ్రీనివాస 70 - ఖమ్మం	శ్రీనివాస ఎ/సి - మిర్యాలగూడ	AM తిరుమల - మహబూబ్‌నగర్	శ్రీనివాస 70 - సిద్దిపేట
శ్రీనివాస - కరీంనగర్	గీతా - నిజామాబాద్	GHR సినిమా - కోదాడ	ఊర్వశి - గోదావరిఖని
శివ 70 - కరీంనగర్	PVR వేణు - నిజామాబాద్	తిరుమల - సూర్యాపేట	విశ్వరూప - కొత్తగూడెం
			మీనాక్షి సినిమాస్ - రాయచూర్

GLOBAL CINEMAS LLP

విజయవంతమైన 3వ వారం
వెండి తెరపై ఘన చరిత్ర సృష్టిస్తున్న గత చరిత్ర
బాక్సాఫీస్ దగ్గర విజయపథంగా దూసుకుపోతున్న



సంధ్య 70ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15

లక్ష్మీకళ - మూసాపేట్ 6.15pm	మెగా 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
స్వప్న 70ఎంఎం - కాటెదాన్ 6.00pm	11.00,2.00,6.00,9.00
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 1.20pm	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.50pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 1.40pm	మంత్రామాల్ - అత్తాపూర్ 11.05pm
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 7.45pm	సుధా - శాలిబండ 7.55pm
PVR గలేరియా - పంజాగుట్ట 4.55pm	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 11.10pm
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 7.55pm	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.20pm
జిఎస్ఎమ్ - మలక్‌పేట 4.30pm	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 4.30pm
నెక్లెస్ సత్య - కవాడిగూడ 1.00pm	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 4.45pm
మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.40pm	జె.పి.సినిమాస్ - చందానగర్ 7.35pm

BHUVANESHWARI PICTURES

ఈనెల 6న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

MYTHRI THEATRES జగదాంబ 70 ఎంఎం ఎ/సి- ఘట్‌కేసర్
First Air Conditioned theatre with Dolby atmos in hyderabad (Single Screen)

రాజధాని 70 ఎంఎం - దిల్‌సుఖ్ నగర్ | అంజలి 70 ఎంఎం - సికింద్రాబాద్ | కుమార్ 70 ఎంఎం - కాచిగూడ

PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	PVR ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి	INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం	సినిమాస్ - బాలానగర్	టివోలి - సికింద్రాబాద్
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	PVR అట్రియమ్ - గచ్చిబౌలి	INOX ఎం.పి మాల్ - కాచిగూడ	సినీ ప్లానెట్ - కొంపల్లి	సినిమాస్ - చందానగర్	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	PVR ఎస్2 నోము - మల్లాపూర్	INOX జిఎస్ఎమ్ - మలక్‌పేట	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	లక్ష్మీనరసింహ - మియాపూర్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	మంజీరామాల్ - కూకట్‌పల్లి	INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ	ఏషియన్ రాధిక - కాప్రా	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి	షా షహెన్‌షా - చింతల్
PVR గలేరియా - పంజాగుట్ట	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి	లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	మంత్రామాల్ - అత్తాపూర్	ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి	మూవీటైమ్ - అమీర్‌పేట	మూవీమ్యాక్స్ - మౌలాలి
PVR పివిఆర్ - ఎర్రమంజిల్	సుధా - శాలిబండ	AMB ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి	జె.పి.సినిమాస్ - చందానగర్
PVR పివిఆర్ - ముసారాంబాగ్	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్			

MYTHRI MOVIE DISTRIBUTORS LLP — మరియు మీ అభిమాన థియేటర్లలో

పీపుల్స్‌వార్ బారి నుంచి కడియంను కాపాడింది నేనే..

● ఇతరుల ఎదుగుదలను ఓర్వలేని వ్యక్తి ● శ్రీహరి కడియం మాదిగ వ్యతిరేకి
● లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకే సంపూర్ణ మద్దతు ● ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ



హనుమకొండలోని ప్రెస్‌క్లబ్‌లో మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ

వడ్డెపల్లి, ఏప్రిల్ 3: చంద్రబాబు నాయుడి ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న సందర్భంగా జిల్లాలో ఎన్‌కౌంటర్లు జరుగుతున్న సమయంలో కడియం శ్రీహరిని పీపుల్స్ వార్ టార్గెట్ చేస్తే అతడిని కాపాడింది తానేనని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ అన్నారు. పీపుల్‌వార్ దగ్గర తుపాకుల ఉంటే తమ వద్ద డప్పులు ఉన్నాయని చెప్పి కడియం శ్రీహరి ప్రాణానికి ముప్పు వాటిల్లకుండా చూసింది తానేనన్నారు. బుధవారం హనుమకొండ బాలసముద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంద కృష్ణ మాదిగ మాట్లాడారు.

అవకాశవాద రాజకీయాలు కడియం శ్రీహరికి అలవాటేనని, ఇతరుల ఎదుగుదలను ఓర్వలేని వ్యక్తి అని దుయ్యబట్టారు. మోసం, కక్షపూరిత చర్యలు ఆయన నైజమని అన్నారు. దళిత సమాజానికి శ్రీహరి చేసింది శూన్యమేనని, తన ఎదుగుదలకే మాదిగ సామాజిక వర్గాన్ని వాడుకున్నాడని ఆరోపించారు. టీడీపీలో మంత్రిగా ఉన్నప్పుడు దళితుడైన మోత్కుపల్లి నర్సింహులును, బీఆర్‌ఎస్‌లోకి వచ్చిన తర్వాత డాక్టర్ తాటికొండ రాజయ్య, అరూరి రమేశ్, ఎంపీ పసునూరి దయాకర్‌లను ఎదుగకుండా కుట్ర చేసిన ఘనత కడియం శ్రీహరికే దక్కుతుందని ఎద్దేవా చేశారు. బీఆర్‌ఎస్‌లో డిప్యూటీ సీఎం, ఎంపీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేగా పదవులను అనుభవించిన కడియం శ్రీహరి.. ఆ పార్టీకే ద్రోహం చేసి కాంగ్రెస్‌లో చేరారని అన్నారు. కాంగ్రెస్‌లోకి వచ్చిన తర్వాత సిట్టింగ్ ఎంపీ పసునూరి దయాకర్‌కు, కాంగ్రెస్ సీనియర్ నేతలు దొమ్మటి సాంబయ్య, సింగపురం ఇందిర, డాక్టర్ రామగళ్ల పరమేశ్వర్, డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ, డాక్టర్ పరంజ్యోతి తదితరులు వరంగల్ లోక్‌సభ స్థానాన్ని కాంగ్రెస్‌పార్టీ నుంచి ఆశిస్తే తన కూతురైన కడియం కావ్యకు టికెట్ ఇప్పించుకొని వారి ఆశలపై నీళ్లు చల్లారని మంద కృష్ణ మాదిగ విమర్శించారు.

తాను దళిత ముసుగు తీసేసి బీజేపీలో చేరానని కడియం శ్రీహరి చెప్పడం విడ్డూరంగా ఉందని మంద కృష్ణ మాదిగ అన్నారు. తాను 30 ఏళ్లుగా దండోరా ఉద్యమంలో కీలక పాత్ర పోషిస్తూ దళిత సామాజిక వర్గం సమస్యలతో పాటు ఇతరుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నానని తాను అప్పటినుంచి ఇప్పటివరకు ఒకే కండువా వేసుకుంటున్నానని అన్నారు. కడియం శ్రీహరి తన 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎన్నో కండువాలను మార్చాడని కృష్ణ మాదిగ ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో నాలుగు శాతం ఉన్న రెడ్లకు కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం ఆరు లోక్‌సభ స్థానాలను ఇప్పటికే కేటాయించిందని మందకృష్ణ మాదిగ అన్నారు. 50 శాతం ఉన్న బీసీలకు రెండు స్థానాలే కేటాయించి, 25 శాతం ఉన్న మాదిగలకు ఒక్క సీటు కూడా కేటాయించలేదని, అదే రెండు, మూడు శాతం ఉన్న మాలలకు రెండు లోక్‌సభ స్థానాలు కేటాయించిదని పేర్కొన్నారు. మాదిగ ఉప కులమైన బైండ్ల సామాజిక వర్గం ఊరికొక్క కుటుంబ కూడా లేకున్నప్పటికీ ఒక్క లోక్‌సభ స్థానం కేటాయించి మాదిగలకు కాంగ్రెస్ పార్టీ మొండి చేయి చూపిందని మంద కృష్ణ మాదిగ ఆరోపించారు.

మాదిగ సమాజం భవిష్యత్తు కోసం, ఎస్సీ వర్గీకరణ చేస్తామని ప్రకటించిన నరేంద్రమోదీని మూడోసారి ప్రధాని చేయడం కోసం లోక్‌సభ ఎన్నికల్లో తాము బీజేపీకి సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నట్లు మంద కృష్ణ మాదిగ తెలిపారు. మాదిగ సమాజమంతా లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని బలపర్చాలని ఆయన కోరారు. వరంగల్ లోక్‌సభ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని కడియం కావ్యను చిత్తుగా ఓడించాలని మాదిగలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవింద్ నరేష్ మాదిగ, ఎంఎస్‌పీ జాతీయ నాయకులు మంద కుమార్ మాదిగ, వేల్పుల సూరన్న కాపు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రి సతీష్, జిల్లా అధ్యక్షుడు గద్దల సుకుమార్, ఎంఎస్‌పీ జిల్లా అధ్యక్షుడు బండారి సురేందర్, వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మంద రాజు, రాష్ట్ర, జిల్లా నాయకులు జన్ను దినేష్, బొక్కల నారాయణ మాదిగ, కొయ్యడ మల్లేష్, రాజశేఖర్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రేవూరి ప్రకాశ్‌రెడ్డి

మంద కృష్ణ బీజేపీ ఏజెంట్

బీఆర్‌ఎస్ పరోక్షంగా బీజేపీకి మద్దతు ● కావ్య గెలుపునకు సీపీఐ నాయకులు సహకరించాలి
కాంగ్రెస్ వరంగల్ లోక్‌సభ ఇన్‌చార్జి రేవూరి ప్రకాశ్‌రెడ్డి ● సీపీఐ మద్దతు కోరిన కడియం శ్రీహరి

హనుమకొండ కలెక్టరేట్, ఏప్రిల్ 3: మంద కృష్ణ తన వర్గ ప్రయోజనాల కోసం పోరాడకుండా బీజేపీకి ఏజెంట్‌గా మారి మాదిగలకు ద్రోహం చేయాలని చూస్తున్నాడని కాంగ్రెస్ వరంగల్ లోక్‌సభ నియోజకవర్గ ఇన్‌చార్జి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి ఆరోపించారు. స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరితో కలిసి రేవూరి ప్రకాశ్‌రెడ్డి బుధవారం హనుమకొండలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో ఇండియా కూటమిలో ఉన్న సీపీఐ నాయకుల మద్దతు కోరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రేవూరి ప్రకాశ్‌రెడ్డి మాట్లాడారు.

దేశంలో రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతూ ప్రశ్నించే గొంతుకలను అణచివేస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో పడగొట్టాలన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత పదేళ్లలో దేశ ఆర్థిక వనరులను కార్పొరేట్, పెట్టుబడిదారులకు దోచిపెట్టడమే పనిగా పెట్టుకుందని, హిందూత్వ వాదం పేరుతో ప్రజల మధ్య విద్వేషాలు సృష్టిస్తోందన్నారు. మరోవైపు దళితులు, మైనారిటీ వర్గాలపై దాడులు పెరిగాయని, ఈ క్రమంలోనే దేశంలో కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం సహా ప్రాంతీయ పార్టీలతో ఇండియా కూటమిగా ఏర్పడిందన్నారు. రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమిలో ఉన్న సీపీఐ నాయకులు కడియం కావ్య గెలుపునకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. బీఆర్‌ఎస్ నాయకులు పరోక్షంగా బీజేపీ పార్టీకి మద్దతు పలుకుతున్నారని, ఈ విషయాన్ని ప్రజలు గమనించి బీజేపీ బీఆర్‌ఎస్‌ల ఎత్తుగడలను చిత్తు చేయాలని రేవూరి కోరారు.

పార్టీ ఆదేశాల మేరకు పనిచేస్తాం..

రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు పని చేస్తామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాస్‌రావు ఈ సందర్భంగా కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు తెలిపారు. బీజేపీ పాలనలో పదేళ్లలో పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలతో పాటు నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి సామాన్య ప్రజల జీవితాలపై పెనుభారం మోపిందన్నారు. తమ ప్రధాన లక్ష్యం బీజేపీ ఓటమేనని, బీజేపీకి వంత పాడుతున్న బీఆర్‌ఎస్‌ను కూడా వచ్చే లోక్‌సభ ఎన్నికలలో ఓడిస్తామన్నారు. ఇండియా కూటమి అభ్యర్థిగా కడియం కావ్యకు టికెట్ వచ్చిన నేపథ్యంలో కావ్య గెలుపునకు కృషి చేస్తామన్నారు. సీపీఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బి.విజయసారథి, నేదునూరి జ్యోతి, మాజీ ఎమ్మెల్యే సీహెచ్ రాజారెడ్డి, వరంగల్ జిల్లా కార్యదర్శి మేకల రవి, మాజీ జిల్లా కార్యదర్శి సిరబోయిన కరుణాకర్, నాయకులు బీఆర్ లెనిన్, పంజాల రమేష్, ఆదరి శ్రీనివాస్, షేక్ బాషుమియా, పి.సుగుణమ్మ, మద్దెల ఎల్లేష్, తోట బిక్షపతి, కొట్టెపాక రవి, తదితర సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

బీజేపీతో కాంగ్రెస్ లోపాయికారి ఒప్పందం

కరీంనగర్‌కు ఎంపీ బండి సంజయ్ చేసిన అభివృద్ధి శూన్యం
కరీంనగర్ లోక్‌సభ బీఆర్‌ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వినోద్‌కుమార్

కమలాపూర్ (ఎల్కతుర్తి), ఏప్రిల్ 3: లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బీజేపీతో లోపాయికారి ఒప్పందం పెట్టుకోవడం వల్లనే బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థినైన తాను ఓటమి పాలయ్యానని కరీంనగర్ లోక్‌సభ బీఆర్‌ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్ ఆరోపించారు. బుధవారం కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామంలో ఓ శుభకార్యానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వినోద్‌కుమార్ మాట్లాడుతూ.. 2019లో జరిగిన కరీంనగర్ లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్ రాలేదన్నారు. బీజేపీ అభ్యర్థి బండి సంజయ్‌కి కాంగ్రెస్ మద్దతు ఇచ్చి గెలిపించుకున్నారన్నారు. ఇప్పుడు కూడా ఆదే ధోరణి అవలంస్తున్నారని ఆరోపించారు. ఇప్పటి వరకు కరీంనగర్ లోక్‌సభ అభ్యర్థిని కాంగ్రెస్ ఖరారు చేయకపోవడమే ఇందుకు నిదర్శనమన్నారు. ఎన్ని పార్టీలు ఏకమైనా కరీంనగర్‌లో ఈ సారి గులాబీ జెండా ఎగరడం ఖాయమన్నారు.

ఎంపీగా బండి సంజయ్ కరీంనగర్ నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి శూన్యమని వినోద్‌కుమార్ అన్నారు. ఉప్పల్ రైల్వే బ్రిడ్జిని తాను ఎంపీగా మంజూరు చేయిస్తే 5 ఏండ్ల పాలనలో బండి సంజయ్ ఎంపీగా కనీసం ట్రాక్‌పై బ్రిడ్జి పనులను పూర్తి చేయించలేదని ఎద్దేవా చేశారు. అభివృద్ధి పనులపై చర్చించే జడ్పీ సమావేశానికి బండి తన పదవీ కాలంలో ఒక్కసారి కూడా హాజరుకాలేదన్నారు. పార్టీ కోసం తప్ప బండి సంజయ్ ప్రజల కోసం ఏనాడూ పనిచేయలేదని విమర్శించారు. జాతీయ రహదారుల పనులను తాను ఎంపీగా ఉన్నప్పుడు తీసుకువచ్చానన్నారు. ప్రస్తుతం జరుగుతున్న పనులను చూపించి అవి తానే తీసుకవచ్చానని చెప్పుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. సాగునీరు లేక చేతికందే సమయంలో పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టును మరమ్మతులు చేయించలేక కేసీఆర్‌ను బదునాం చేసే పనిలో పడ్డారని దుయ్యబట్టారు. ఎస్సారెస్పీ కాలువ ద్వారా ఆయకట్టు చివరివరకు నీరందించి పంటలను కాపాడాలని డిమాండ్ చేశారు. అలాగే రైతులు పండించిన వరి ధాన్యానికి ఎంఎస్‌పీ ధరపై క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందించాలని వినోద్‌కుమార్ డిమాండ్ చేశారు. ప్రజలను తప్పుదోవ పట్టించి ఓట్లు దండుకున్నారని ఆరోపించారు. తాను ప్రజల పక్షాన నిలబడి యావత్ తెలంగాణ సమస్యలపై పార్లమెంట్‌లో కొట్లాడుతానని పేర్కొన్నారు. ఎంపీగా ఆదరించి లోక్‌సభకు పంపాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ తడక రాణి శ్రీకాంత్, జడ్పీటీసీ లాండిగే లక్ష్మణ్‌రావు కళ్యాణి, సింగిల్ విండో చైర్మన్ పేరాల సంపత్‌రావు, సింగిల్ విండో వైస్ చైర్మన్ ఎర్రం ఇంద్రసేనారెడ్డి, మాజీ జడ్పీటీసీ మారెపల్లి నవీన్‌కుమార్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్‌రావు, ఉప్పల్ తాజా మాజీ సర్పంచ్ ఎర్రబెల్లి దేవేందర్‌రావు, ఎంపీటీసీ తూర్పాటి అరుణ క్రాంతి కుమార్, సింగిల్ విండో డైరెక్టర్ తక్కళ్లపెల్లి సత్యనారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

నీటి సమస్యలపై ఫిర్యాదు చేయండి..

బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

7207908583 నెంబర్‌లో సంప్రదించాలని ఆదేశం

వరంగల్ కార్పొరేషన్, ఏప్రిల్ 3: నగర పాలక సంస్థ పరిధిలో ఇకపై నీటి సమస్యలు, సందేహాలు ఉంటే తమకు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేయాలని నగర పాలక సంస్థ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బల్దియా పరిధిలో ఇకపై నీటి సమస్యల కోసం ప్రత్యేక ఫోన్ 7207908583 నెంబర్‌లో సంప్రదించాలని తెలిపారు. 66 డివిజన్ల పరిధిలో ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 8 గంటల వరకు నీటి సరఫరా జరిగే సమయాల్లో ఏదైనా ఇబ్బందులు ఏర్పడితే ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని పేర్కొన్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సమస్య పరిష్కారం అయ్యే విధంగా చూసారని తెలిపారు.

కాంగ్రెస్ 'అసెంబ్లీ' కో ఆర్డినేటర్ల నియామకం

హనుమకొండ సిటీ, ఏప్రిల్ 3: వరంగల్ లోక్‌సభ పరిధిలోని అసెంబ్లీ సెగ్మెంట్లకు కో-ఆర్డినేటర్లను టీపీసీసీ నియమించింది. ఈ మేరకు బుధవారం టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్‌కుమార్ గౌడ్ నియామకాలను అధికారికంగా ప్రకటించారు. లోక్‌సభ ఎన్నికల్లో ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో కో-ఆర్డినేటర్లు బాధ్యతలు నిర్వహిస్తారు.

స్టేషన్ ఘన్‌పూర్ : పింగిళి వెంకట్‌రెడ్డి
వర్ధన్నపేట : కుందురు వెంకట్‌రెడ్డి
పాలకుర్తి : పాలడుగు పద్మ
పరకాల : బి.అశోక్‌రెడ్డి
వరంగల్ పశ్చిమ : ఆరోహి సంగీత
వరంగల్ తూర్పు : జాలి కమలాకర్‌రెడ్డి
భూపాలపల్లి : మార్కం విజయ్‌కుమార్

'ప్రేరణ' కలిగించేలా..

విద్యార్థుల కోసం వినూత్న కార్యక్రమం ● 9 నుంచి 12వ తరగతి వారికి అవకాశం
ప్రభుత్వ, ప్రైవేటు స్కూళ్ల వారూ అర్హులే ● 15వ తేదీ వరకు దరఖాస్తు గడువు



వాద్‌నగర్‌లోని మ్యూజియం

జనగామ కల్చరల్, ఏప్రిల్ 3: వేసవి సెలవుల్లో విద్యార్థుల మేధస్సుకు పదును పెట్టి వారిలోని సృజనాత్మకతను వెలికితీయాలే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం తొలిసారిగా 'ప్రేరణ' కార్యక్రమాన్ని ప్రారంభించింది. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో తొమ్మిది నుంచి 12వ తరగతి వరకు విద్యార్థులను ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేసింది. ఇందు కోసం ఈ నెల 1 నుంచే ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరిస్తోంది. ప్రతీ పాఠశాల నుంచి విద్యార్థులు ఇందులో పాల్గొనేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని అధికారులు సూచిస్తున్నారు. ఎంపికైన విద్యార్థులకు గుజరాత్‌లోని వాద్‌నగర్‌లో శిక్షణ ఇస్తారు.

ముందుగా రిజిస్ట్రేషన్

ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో వచ్చే విద్యా సంవత్సరంలో 9 నుంచి ఇంటర్ వరకు చదివే విద్యార్థులు ఆన్‌లైన్ లో ప్రేరణ డాట్ ఎడ్యుకేషన్ డాట్ గవ్ డాట్ ఇన్ వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ఈ నెల 15 వరకు ఇందుకు అవకాశం ఉంది. ఎక్కువ మంది విద్యార్థులు పాల్గొనేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని అధికారులు సూచిస్తున్నారు.

ఎంపిక ఇలా..

విద్యార్థులకు వికసితభారత్/సమాజం, దేశ అభివృద్ధికి నా సహకారం - పాత్ర అనే అంశాలపై వ్యాస రచన, కవితలు, కథలు, పాటలు రాయడం, పెయింటింగ్, కార్టూన్స్ పోటీలు నిర్వహిస్తారు. పాఠశాల స్థాయి ప్రేరణ ఉత్సవ్‌లో మొదటి స్థానంలో నిలిచిన ఒక బాలిక, ఒక బాలుడిని ఎంపిక చేసి వారిద్దరి పేర్లు ప్రేరణ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేయించాలి. ఆ వివరాలను జిల్లా విద్యాశాఖాధికారికి కూడా సమర్పించాలి. పాఠశాల నుంచి ఇద్దరు చొప్పున రిజిస్ట్రేషన్ చేసుకున్న అనంతరం వారికి విద్యాశాఖ సహకారంతో శిక్షణ నిర్వహిస్తారు. అందుకు కావలసిన ఖర్చులను కాంపోజిట్ పాఠశాల గ్రాంటు నిధుల నుంచి ఉపయోగించుకోవాలి.

జిల్లా స్థాయి ప్రేరణ ఉత్సవ్

వరంగల్‌లోని జవహర్ నవోదయ విద్యాలయం ప్రిన్సిపాల్ నోడల్ అధికారిగా వ్యవహరిస్తూ జిల్లా స్థాయి ప్రేరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తారు. జిల్లా లోని అన్ని పాఠశాలల నుంచి ఎంపికైన విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. 'ప్రేరణ కార్యక్రమానికి నన్ను ఎందుకు ఎంపిక చేయాలి / దేశం పట్ల నా వైఖరి, వికసిత భారత్ ఎట్ ది రేట్ 2047' అనే అంశాల పై విద్యార్థులకు వ్యాస రచన, కవితలు, కథలు, పాటలు రాయడం, పెయింటింగ్, కార్టూన్స్ పోటీలు నిర్వహిస్తారు. జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన ఒక బాలిక, ఒక బాలుడు ప్రేరణ కార్యక్రమంలో పాల్గొనడానికి అర్హులు. ఎంపికైన బాలిక యొక్క పాఠశాలకు చెందిన ఒక ఉపాధ్యాయురాలిని గైడ్ టీచర్‌గా పై కార్యక్రమానికి ఎంపిక చేస్తారు.

ప్రయోజనాలు

భారతీయ వసుధైక కుటుంబం, భిన్నత్వంలో ఏకత్వం, మన సాంస్కృతిక వారసత్వం - విలువలు, స్ఫూర్తివంతమైన భారతీయ నాయకుల గురించి విద్యార్థులు తెలుసుకుంటారు. తద్వారా దేశ నిర్మాణానికి తోడ్పడతారు. దృఢమైన నమ్మకంతో శక్తివంతమైన నాయకత్వ లక్షణాలను అనుభవపూర్వకమైన అభ్యాసం ద్వారా అలవర్చుకుంటారు. తద్వారా దేశ ప్రగతికి నిర్మాణాత్మకంగా కృషి చేస్తారు. విద్యార్థులు నైతికతను, ప్రేరణను, సానుకూల దృక్పథాన్ని పెంపొందించుకుంటారు.

ఏమిటీ వాద్‌నగర్ ప్రత్యేకత

ఇది గుజరాత్ రాష్ట్రంలోని మెహ్సానా జిల్లాలో ఉంది. వాద్‌నగర్ లోని వెర్నాక్యులర్ స్కూల్‌లో భారత ప్రధాని మోదీ విద్యాభ్యాసం జరిగింది. ఈ పాఠశాల 1818 నుంచి 2018 వరకు కొనసాగింది. ప్రస్తుతం ఈ పాఠశాలను ఆర్కియాలాజికల్ మ్యూజియంగా మార్చారు. జిల్లాల నుంచి ఎంపికైన ఇద్దరిని ఈ శిక్షణకు పంపిస్తారు. ఇలా దేశ వ్యాప్తంగా 10 జిల్లాలను ఎంపిక చేసి వీరిని ఒక బ్యాచ్ గా వ్యవహరిస్తారు. వాద్‌నగర్ మ్యూజియంలో 8 మంది మెంటార్లు వివిధ రాష్ట్రాలకు చెందిన విద్యార్థులను ఒకచోట చేర్చి (బ్యాచ్) వారం రోజుల పాటు వారికి అన్ని రకాల నాగరికతలను పరిచయం చేస్తారు. ఇందులో ఐదు రోజులు నిపుణుల ప్రసంగాలు, రెండు రోజుల పాటు క్షేత్ర సందర్శన ఉంటుంది. అనంతరం వీరిని రాయబారులుగా పరిగణిస్తారు.

ప్రేరణ కార్యక్రమ పాఠ్యాంశాలు

1. భారతీయ దేశీయ విజ్ఞానం
2. సాంకేతిక - సృజనాత్మకత
3. స్ఫూర్తిదాయకమైన భారతీయ నాయకులు
4. క్షేత్ర సందర్శనలు
5. యోగా & మెడిటేషన్

విషయ ఆధారిత అంశాలు

1. స్వాభిమానం & వినయం
2. శౌర్యం & సాహసం
3. పరిశ్రమ & సమర్పణం
4. కరుణ & సేవ
5. వైవిధ్యం & ఏకత్వం
6. సత్యనిష్ఠ & శుచితా
7. నవాచారం & జిజ్ఞాస
8. శ్రద్ధ & విశ్వాసం
9. స్వతంత్రత & కర్తవ్యం

ప్రేరణ కార్యక్రమం లక్ష్యాలు

నేను ఎవరు ?
నా దేశ చరిత్ర, సాంస్కృతిక వారసత్వం ఏమిటి?
నా దేశం కోసం నేను ఏమి చేయగలను?
పై విషయాలపై విద్యార్థులు అన్వేషించడానికి ఈ కార్యక్రమం అవకాశాలను సృష్టిస్తుంది.

ప్రతీ పాఠశాల భాగస్వామ్యం ఉండాలి..

బొమ్మనబోయిన శ్రీనివాస్, ఏఎంవో



ప్రేరణ కార్యక్రమంలో విద్యార్థులు చురుగ్గా పాల్గొనాలి. ఇందులో ప్రతీ పాఠశాల భాగస్వామ్యం అయ్యేలా చర్యలు తీసుకుంటున్నాం. పాఠశాల స్థాయిలో ఎంపిక అనంతరం జిల్లా స్థాయి పోటీలు నిర్వహిస్తాం. అందుకు అనుగుణంగా విద్యార్థులను సిద్ధం చేయాలని ప్రధానోపాధ్యాయులకు సూచించాం.

భవిష్యత్‌కు ఎంతో ఉపయుక్తం

కె.రాము, డీఈవో, జనగామ



తొలిసారిగా కేంద్ర విద్యాశాఖ ప్రవేశపెట్టిన ప్రేరణ కార్యక్రమంలో ప్రతీ పాఠశాల నుంచి విద్యార్థులు పాల్గొనేలా చర్యలు తీసుకుంటున్నాం. విద్యార్థుల పేర్లు ఆన్‌లైన్ లో నమోదు చేయాలని ప్రధానోపాధ్యాయులకు సూచించాం. ఇది విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయుక్తంగా ఉంటుంది.

తాగునీటి సరఫరా పర్యవేక్షణకు ప్రత్యేకాధికారి

ఉమ్మడి వరంగల్ జిల్లాకు బి.గోపి నియామకం

త్వరలో జిల్లాల్లో పర్యటన.. కలెక్టర్లతో సమీక్ష సమావేశాలు

హనుమకొండ, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): తాగునీటి ఎద్దడి ప్రమాదం ముంచుకొస్తుండడంతో అప్రమత్తమైన రాష్ట్రప్రభుత్వం జిల్లాలో తాగునీటి సరఫరా పర్యవేక్షణకు గాను ఉమ్మడి జిల్లాకు ప్రత్యేకాధికారిని నియమించింది. రాష్ట్ర వ్యవసాయ సంచాలకుడు గోపిని నియమిస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన త్వరలో హనుమకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, ములుగు, జయశంకర్ జిల్లాల్లో పర్యటించి తాగునీటి పరిస్థితిని పరిశీలిస్తారు. గ్రామాలు, పట్టణాల్లో తాగునీటి నిరంతర సరఫరాకు చేసిన ఏర్పాట్లపై ఆయా జిల్లాల కలెక్టర్లతో సమీక్షలు నిర్వహిస్తారు. నీటి ఎద్దడి నివారణకు తీసుకోవలసిన చర్యలపై ప్రత్యేకాధికారి రాష్ట్ర ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు నివేదికలు పంపుతారు. అవసరాన్ని బట్టి ఆమేరకు ప్రభుత్వం నిధులను విడుదల చేస్తుంది. ఉమ్మడి జిల్లా స్పెషల్ ఆఫీసర్‌గా గోపి జూలై నెలాఖరు వరకు కొనసాగుతారు.



ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

సంగెం, ఏప్రిల్ 3 : మండలంలోని గవిచర్ల గ్రామంలో బుధవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంపీడీవో రవీందర్ ప్రారంభించారు. గ్రామంలోని గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, అంబేడ్కర్ గ్రామ సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఏఈవో సాగర్, డీపీఎం సుజాత, ఏపీఎండీ కిషన్, ఐకేపీ అధ్యక్షురాలు రాధిక, రజియా, అంబిక, రాజి రెడ్డి, శ్రీనివాస్, కుమారస్వామి, మహిళలు, రైతులు పాల్గొన్నారు.



గవిచర్లలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీడీవో

కొమ్మాల జాతరకు భక్తుల రద్దీ



గర్భాలయ ప్రాంగణంలో స్వామి వారిని దర్శించుకుంటున్న భక్తులు

గీసుగొండ, ఏప్రిల్ 3 : మండలంలోని కొమ్మాల శ్రీలక్ష్మీనరసింహ స్వామి జాతరకు బుధవారం పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. దీంతో ఆలయ ప్రాంగణం సందడిగా మారింది. సాధారణ దర్శనం క్యూలైన్‌తో పాటు శీఘ్ర, ప్రత్యేక దర్శనాల క్యూలైన్లలో భక్తులు వేచి ఉండి స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. సెలవు రోజుల్లో భక్తుల సందడి ఉంటుందని ఆలయ ఈవో శేషగిరిరావు, అర్చకులు తెలిపారు. గత మూడు రోజులుగా 15వేల మంది భక్తులు స్వామి వారిని దర్శించుకున్నట్లు చెప్పారు. ఈ జాతర ఉగాది పండుగ వరకు కొనసాగుతుందన్నారు.

అంతరాయాల్లేని విద్యుత్ సరఫరా ఉండాలి

- 132 కేవీ సబ్‌స్టేషన్ల పనులు పూర్తి చేయాలి
- టీఎస్ ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న సీఎండీ వరుణ్‌రెడ్డి

హనుమకొండ టౌన్, ఏప్రిల్ 3: అంతరాయం లేని విద్యుత్ సరఫరాను ఎప్పటిలాగే నిరంతరం కొనసాగించాలని టీఎస్ ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరణ్‌రెడ్డి అధికారులకు సూచించారు. బుధవారం నక్కలగుట్టలోని ఎన్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో కంపెనీ పరిధిలోని 16 జిల్లాల ఎస్ఈ, ఎస్ఏఓ, డీఈలతో సీఎండీ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 132 కేవీ సబ్‌స్టేషన్ పనులు పూర్తి చేయాలన్నారు. ట్రిప్పింగ్స్, బ్రేక్‌డౌన్స్ తగ్గించాలన్నారు. ట్రాన్స్‌ఫార్మర్ల వైఫల్యాలు చెందకుండా ఎర్తింగ్, ఓవర్ లోడ్ కాకుండా ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేసుకోవాలన్నారు. విద్యుత్ ప్రమాదాలు చోటు చేసుకోకుండా సత్వర చర్యలు తీసుకోవాలని, జీరో ప్రమాద సర్కిల్స్‌కు అవార్డులు ప్రకటిస్తామన్నారు. బిల్లుల చెల్లింపులు ఆన్‌లైన్ ద్వారా జరిగే విధంగా వినియోగదారులకు అవగహన కల్పించాలన్నారు. బిల్లింగ్ ప్రక్రియ ప్రతీ నెల వరకు ముగించాలన్నారు. మెరుగైన విద్యుత్ సరఫరాతో వినియోగదారుల మన్ననలు పొందాలన్నారు. ఈ సమావేశంలో ఇన్‌చార్జి డైరెక్టర్స్ అశోక్‌కుమార్, సదర్‌లాల్, మోహన్‌రావు, తిరుపతిరెడ్డి, సీజీఎంలు మధుసూదన్, ప్రభాకర్, రాజు చౌహాన్, కిషన్, అశోక్, రవీంద్రనాథ్, కె.ఎస్.గుట్ట పాల్గొన్నారు.

తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలి

- అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించాలి
- సమీక్షలో కలెక్టర్ ప్రావీణ్య



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రావీణ్య

వరంగల్ కలెక్టరేట్, ఏప్రిల్ 3 : వేసవిలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా సమృద్ధిగా నీటి సరఫరా జరిగేలా ప్రణాళికాబద్ధంగా పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ప్రావీణ్య ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలిసి మండలాల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ఇంజనీరింగ్, సంబంధిత శాఖల అధికారులతో నీటి సరఫరాపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ పక్కా ప్రణాళికతో నీటి ఇబ్బందులను అధిగమించాలని సూచించారు. మిషన్ భగీరథతో పాటు ప్రత్యామ్నాయ నీటి వనరులను సిద్ధం చేసి వాటికి అవసరమైన మరమ్మతులు చేయాలని సూచించారు. స్థానికంగా ఉన్న నీటి వనరులు, బోరు బావులను తక్షణమే మరమ్మతులు చేయించాలన్నారు. జిల్లాలోని నర్సంపేట, వర్ధన్నపేట మునిసిపాలిటీలు, మండలాల వారీగా తాగునీటి సరఫరాపై ప్రణాళికలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో, పట్టణాల్లోనూ చివరి నివాస ప్రాంతం వరకు నీరు చేరేలా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో తాగునీటి సరఫరా పర్యవేక్షణ కోసం ప్రభుత్వం రాష్ట్ర వ్యవసాయ శాఖ సంచాలకులు బి.గోపిని నియమించినట్లు కలెక్టర్ తెలిపారు. సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో ప్రతి రోజు పర్యటిస్తూ నీటి సమస్యను గుర్తించి ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. సమావేశంలో జడ్పీ సీఈవో రాంరెడ్డి, డీపీవో కల్పన, డీఆర్‌డీవో కౌసల్యాదేవి, మండల ప్రత్యేక అధికారులు, పీఆర్ ఈఈ, మిషన్ భగీరథ ఈఈలు, మునిసిపల్ కమిషనర్లు, ఆర్‌డబ్ల్యూఎస్, పబ్లిక్ హెల్త్, ఎంపీవోలు, పంచాయతీ, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

పాము కాటుకు గురైన ఉపాధి కూలి

సంగెం, ఏప్రిల్ 3 : మండలంలోని బిక్కోజీ నాయక్ తండాకు చెందిన బానోతు బిచ్యా బుధవారం పాముకాటుకు గురయ్యాడు. గ్రామంలో ఉపాధి హామీ పనులు నిర్వహిస్తుండగా బిచ్యా నాయక్‌ను పాము కాటేసినట్లు గ్రామస్థులు తెలిపారు. అతన్ని వెంటనే ఆస్పత్రికి తరలించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కాగా, ఎలాంటి ప్రమాదం లేదని వైద్యులు చెప్పారని వారు వివరించారు.

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సమావేశం

సంగెం, ఏప్రిల్ 3 : సంగెం మండల శాంతి సమాఖ్య భవనంలో బుధవారం ఎంఎస్ఈసీ సమావేశం జరిగింది. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్, కన్వీనర్ల సమావేశం ఎంఎస్ అధ్యక్షురాలు కళ్యాణి అధ్యక్షతన జరిగింది. పారిశుధ్యం, తరగతి గదుల మరమ్మతులు, ఎలక్ట్రిసిటీ లైటింగ్, తాగునీరుకు సంబంధించిన పనులు చేయుటకు అవగాహన కల్పించారు. డీఆర్‌డీవో రేణుకాదేవి, డీపీఎం దయాకర్, పీఆర్ ఏఈ రమేష్‌కుమార్, ఎంఈవో విజయ్‌కుమార్, డీపీఎం భవాని, ఎంఎస్‌వో నర్సింహాచారి, ఏపీఎం కిషన్, డీడబ్ల్యూవో పాల్గొన్నారు.

గుండ బ్రహ్మయ్య దేవాలయ కమిటీ చైర్మన్‌గా యాదగిరి



సంగెం, ఏప్రిల్ 3 : మండలంలోని గవిచర్ల గ్రామంలో గల గుండ బ్రహ్మయ్య దేవాలయ ట్రస్టు చైర్మన్‌గా కొంత యాదగిరి నియమితులయ్యారు. గత 7 సంవత్సరాల నుంచి చైర్మన్‌గా కొనసాగుతూ దేవాలయ చరిత్రను తెలుపుతూ దేవాదాయ శాఖ నుంచి రూ.48 లక్షల మంజూరికి కృషి చేశారన్నారు. అలాగే గుడి నిర్మాణంకు కృషి చేస్తారనే నమ్మకంతో గ్రామస్థులు అన్ని పార్టీల నాయకులు యాదగిరిని నియమించినట్లు తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ గూడ సుదర్శన్‌రెడ్డి, ఎంపీటీసీ సంపత్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రమశ్రీనివాస్, బాస్కా యాకుబ్, ఉప సర్పంచ్ చెన్నూరు యాకయ్య పాల్గొన్నారు.

బెల్టు షాపులపై దాడి

వరంగల్ క్రైం, ఏప్రిల్ 3: టాస్క్‌ఫోర్స్ పోలీసులు బుధవారం పలు బెల్టు షాపులపై దాడులు నిర్వహించి రూ.25వేల అక్రమ మద్యం స్వాధీనం చేసుకున్నారు. కేయూసీ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఎర్రగట్టు గుట్ట వద్ద రూ.5280, జఫర్‌గడ్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని గర్మిళ్లపల్లి గ్రామంలో రూ.10540, ఇదే గ్రామంలో మరోచోట రూ.10290 విలువ కలిగిన మద్యం స్వాధీనం చేసుకున్నారు. ఈ విషయాన్ని టాస్క్‌ఫోర్స్ ఏసీపీ ఎ.మధుసూధన్ ధ్రువీకరించారు. మద్యం స్వాధీనం చేసుకుని ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

వరంగల్ ఎడ్యుకేషన్, ఏప్రిల్ 3 : ఉచిత వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వందేమాతరం ఫౌండేషన్ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలనుకునే విద్యార్థుల కోసం వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 6వ తేదీన ఉదయం 11 గంటల నుంచి 1 గంట వరకు ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఈ నెల 23వ తేదీ నుంచి ప్రత్యేక వేసవి శిక్షణ తరగతులు ప్రారంభిస్తామన్నారు. మరిన్ని వివరాలకు 9177148158, 9704190459, 8500180314 మొబైల్ నెంబర్లలో సంప్రదించాలని వందేమాతరం ఫౌండేషన్ ప్రతినిధులు సూచించారు.

బస్టాండ్‌లో అనుమానితులపై ప్రత్యేక నిఘా : సీఐ



బస్‌స్టేషన్‌లో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న సీఐ శివకుమార్

వరంగల్ చౌరస్తా, ఏప్రిల్ 3 : వరంగల్ బస్టాండ్‌లో అనుమానిత వ్యక్తులను తనిఖీ చేశారు. బుధవారం ఇంతేజార్‌గంజ్ పోలీసు స్టేషన్ సీఐ మచ్చ శివకుమార్ తాత్కాలికంగా ఏర్పాటు చేసిన బస్టాండ్‌లో ప్రయాణికులకు అవగాహన కల్పించారు. రద్దీగా ప్రజలు ఉన్న నేపథ్యంలో అనుమానితులు దొంగతనాలకు పాల్పడే అవకాశం ఉన్నందున ప్రత్యేక నిఘా పెట్టినట్లు సీఐ తెలిపారు. వీరే కాకుండా పెట్రో కారు, బ్లూకోట్స్, క్రైం పార్టీ పోలీసులు బస్టాండ్‌లో ఎప్పటికప్పుడు నిఘా పెడుతారని, అనుమానిత వ్యక్తులపై చర్య తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు.

నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలి

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎల్ మూర్తి



మహాసభలో ప్రసంగిస్తున్న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎల్ మూర్తి

ఖిలావరంగల్, ఏప్రిల్ 3 : కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎల్ మూర్తి డిమాండ్ చేశారు. వరంగల్‌లోని ఏసిరెడ్డినగర్‌లో బుధవారం ఎస్ఎఫ్ఐ 36వ జిల్లా మహాసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం తన అంతర్గత ఎజెండా అమలుకోసమే నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా చరిత్రను మార్చి మహనీయుల చరిత్రను కానరాకుండా నూతన విద్యా విధానంలో భూత వైద్యాన్ని జొప్పించి విద్యలో సైంటిఫిక్ టెంపర్మెంట్ లేకుండా చేస్తుందన్నారు. దీని వలన విద్యా రంగానికి పెను ప్రమాదం పొంచి ఉందన్నారు. విద్యా రంగాన్ని బడా కార్పొరేట్ కంపెనీలకు ధారాదత్తం చేయనుందన్నారు. అనిల్ అంబానీ, ఆదాని లాంటి దిగ్గజాలు విద్యా రంగంలోకి ప్రవేశించి ప్రతి రాష్ట్రంలో ప్రైవేట్ వర్సిటీల ప్రతిపాదనకు ముందుకొచ్చారన్నారు.

భారత విద్యా రంగానికి నూతనంగా పరిచయం చేసిన విద్యా విధానం 2020 పాఠశాల విద్య, ఉన్నత విద్యా రంగంలో అనేకమైన మార్పులు సూచిస్తూ తీసుకువచ్చిన నూతన విద్య ముసాయిదా విద్యార్థులకు కొత్త చిక్కులు తెచ్చి పెడుతుందని ఆర్ఎల్ మూర్తి పేర్కొన్నారు. కేంద్రలోని బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన ఎడ్యుకేషన్ పాలసీ(ఎన్ఈపీ-2020) భవిష్యత్‌లో పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు విద్యను దూరం చేసే విధంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ బిల్లుకు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా ఆందోళనలు చేపట్టినా ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమన్నారు. నూతన విద్యా విధానంలో అనుబంధ కళాశాలల సంఖ్య అనూహ్యంగా తగ్గిపోతాయన్నారు. ఈ మహాసభలో ముందుగా ఎస్ఎఫ్ఐ జెండాను ఆవిష్కరించి సమావేశాన్ని ప్రారంభించారు. సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చుక్క ప్రశాంత్‌యాదవ్, శివరాత్రి అనిల్, సహాయ కార్యదర్శి ఆరా రాకేష్, నాయకులు వినోద్, కళ్యాణ్, అక్షిత, మహేష్, రాహుల్, గణేష్, సమీర్, నిక్షిప్త, హంస, భూమిక, హజ్రత్ తదితరులు పాల్గొన్నారు.

అధిక ఎంపీ స్థానాల గెలుపే కాంగ్రెస్ లక్ష్యం

- ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి



కాంగ్రెస్‌లో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

గీసుగొండ, ఏప్రిల్ 3 : అధిక పార్లమెంటు స్థానాల గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పని చేయాలని, వారికి పార్టీ తగిన గుర్తింపు ఇస్తుందని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. మండలంలోని అనంతారం గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు హనుమకొండలోని స్వగృహంలో ఎమ్మెల్యే సమక్షంలో బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన సయింపు వెంకటేశ్వర్లు, నాగేశ్వర్‌రావు, వెంకటేశ్వర్‌రావు, శంకర్‌రావు, విజయ్‌బాబు, చిరంజీవి, శ్రీకాంత్, వెంకన్న, నాగభద్రయ్య, రాంబాబు, అక్బర్, రంజిత్‌లకు రేవూరి పార్టీ కండువాలను కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల్లో బూత్‌ల వారీగా కాంగ్రెస్‌కు వచ్చిన ఓట్ల ఆధారంగా ఆయా గ్రామాల్లోని నాయకులకు, కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ భీమగాని సౌజన్య, చాడా కొమురారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మనపెల్లి శ్రీనివాస్, ఎంపీటీసీ గోపాల్, దూల వెంకటేశ్వర్లు, మక్కెన శ్రీనివాస్, ఇనుముల నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ నుంచి కాంగ్రెస్‌లోకి..

గీసుగొండ : వరంగల్ 16వ డివిజన్ కీర్తినగర్‌కు చెందిన బీఎస్పీ పరకాల నియోజకవర్గ కన్వీనర్ పోతునూరి మౌనికతో పాటు 50 మంది మహిళలు బుధవారం దూపాకి సంతోష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రేవూరి సమక్షంలో బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. హనుమకొండలోని స్వగృహంలో ఎమ్మెల్యే వారికి పార్టీ కండువాలను కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్ ప్రొఫెసర్ గాదె దయాకర్, నియోజకవర్గ అధికార ప్రతినిధి చాడా కొమురారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు కొండేటి కొమురారెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు ఆకుల రుద్రప్రసాద్, హుజూర్‌పాషా, సుధాకర్, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షుడికి సన్మానం

గీసుగొండ, ఏప్రిల్ 3: వరంగల్ బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగాఎన్నికైన తీగెల జీవన్‌గౌడ్, కార్యదర్శి ముదసర్ అహ్మద్, కోశాధికారి శంకరాచారిలను గీసుగొండ మండల కాంగ్రెస్ నాయకులు బుధవారం సన్మానించారు. హనుమకొండలో వారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి సన్మానం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సాయిలి ప్రభాకర్, దౌడు భరత్ తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్స్ కార్యవర్గం ఎన్నిక



సీనియర్ సిటిజన్స్ కార్యవర్గం

వరంగల్ చౌరస్తా, ఏప్రిల్ 3: తల్లిదండ్రులను పోషించి వృద్ధులను గౌరవించి ఆదుకుందామని సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ వరంగల్ కార్యవర్గం తెలిపింది. ఈ సందర్భంగా వరంగల్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నుకోగా అధ్యక్షుడిగా కొంరెడ్డి మల్లారెడ్డితో పాటు 20 మంది సభ్యులు ఎన్నికయ్యారు. బాధిత వృద్ధులకు 14567 టోల్‌ఫ్రీ నంబర్‌ను కల్పించాలని కోరారు. ఆరోగ్య శిబిరాలు, డే కేర్ కేంద్రాలను, వృద్ధాశ్రమాలను ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడిగా గుండేటి నరేందర్, కార్యవర్గం సభ్యులు పాల్గొన్నారు.

పార్ట్‌టైమ్ జాబ్ పేరిట ఆన్‌లైన్ మోసం

హనుమకొండ టౌన్, ఏప్రిల్ 3 : వాట్సాప్‌కు వచ్చిన పార్ట్‌టైమ్ జాబ్ మెసేజ్ లింకును ఓపెన్‌చేసి డబ్బులు పోగొట్టుకున్న బాధితులు ఇద్దరు బుధవారం హనుమకొండ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళితే.. వరంగల్ రంగశాయిపేటకు చెందిన ఖాజా మునీరుద్దీన్ హనుమకొండలో బట్టలషాపు నిర్వహిస్తున్నాడు. గత నెల 1వ తేదీన షాపులో ఉండగా వాట్సాప్‌కు పార్ట్‌టైమ్ గురించి మెసేజ్ వచ్చింది. మెసేజ్‌లోని నెంబర్‌ను సంప్రదించగా టెలిగ్రామ్ ఐడీకి కనెక్ట్ చేసి తాము పంపే వీడియోలను లైక్, షేర్ చేస్తే డబ్బులు పొందొచ్చని చెప్పగా వారు పంపిన వీడియోలను లైక్, షేర్ చేయగా మొదటిగా రూ.135 ట్రాన్స్‌ఫర్ చేశారు. ఆ తర్వాత టాస్క్ పూర్తిచేస్తే అధిక డబ్బులు వస్తాయని చెప్పగా, రూ.3000 వారు చెప్పిన అకౌంట్ నెంబర్‌కు గూగుల్ పే ద్వారా ట్రాన్స్‌ఫర్ చేసి టాస్క్ పూర్తి చేశాడు. విత్‌డ్రా ఆప్షన్ ఇవ్వకుండా మరొక టాస్క్ పూర్తి చేస్తే అధిక డబ్బులు వస్తాయని చెప్పగా రూ.20,000 పేటీఎం ద్వారా పంపించాడు. మరొక టాస్క్ పూర్తిచేస్తేనే డబ్బు వస్తుందని లేదంటే, మిగతా రెండు టాస్కులు వృథాగా అవుతాయని చెప్పగా, తప్పని పరిస్థితుల్లో రూ.65,000 యాక్సిస్ బ్యాంక్ అకౌంట్ నుంచి పేటీఎం ద్వారా ట్రాన్స్‌ఫర్ చేసి టాస్క్‌పూర్తి చేశాడు. అయినా మరొక రూ.2 లక్షల టాస్క్ పూర్తి చేయాలనడంతో అనుమానం వచ్చి 1930 ఫోన్ చేసి ఫిర్యాదు చేశాడు. ఇలా మూడుదశల్లో రూ.88,000 గుర్తు తెలియని వ్యక్తులు కాజేశారు. ఇదే తరహాలో నయీంనగర్‌కు చెందిన కూన శ్రీజ రూ.73,000 పోగొట్టుకుంది. మోసాన్ని గ్రహించిన ఇద్దరు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

క్యాన్సర్ భయంతో యువకుడి ఆత్మహత్య



నవీన్ (ఫైల్)

గిర్మాజీపేట, ఏప్రిల్ 3 : గొంతులో కణతిని క్యాన్సర్‌గా భావించి ఓ యువకుడు రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన వరంగల్‌లోని జాన్‌పీరీలు ప్రాంతంలో మంగళవారం అర్ధరాత్రి జరిగింది. వరంగల్ జీఆర్‌పీ సీఐ జి.నరేష్ బుధవారం తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. జిల్లాలోని నెక్కొండ మండలం రెడ్లవాడకు చెందిన గోదాసి నవీన్(24) డిగ్రీ పూర్తిచేసి తల్లి వద్దనే ఉంటూ కూలీ పనులు చేసుకుంటున్నాడు. నాలుగు నెలల క్రితం గొంతులో నొప్పి రావడంతో వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. గత నెల 30న గొంతు నొప్పి తీవ్రంగా రావడంతో నవీన్ తల్లితో కలిసి ఎంజీఎం ఆస్పత్రిలో చేరి వైద్యం పొందుతున్నాడు. అయితే మంగళవారం నవీన్‌ను పరీక్షించిన వైద్యులు గొంతులో కణతి ఉందని, మరో ఆస్పత్రికి వెళ్లి వైద్యం చేయించుకోవాలని చెప్పారు. దీంతో తనకు క్యాన్సర్ ఉందనే భయంతో నవీన్ మంగళవారం ఆస్పత్రిలో రక్త పరీక్ష నమూనాల కోసం వెళ్తున్నానని తల్లికి చెప్పి రాత్రి 8.30 గంటల ప్రాంతంలో ఆస్పత్రి నుంచి బయటకు వచ్చాడని సీఐ తెలిపారు. రాత్రి 11.30 గంటల ప్రాంతంలో జాన్‌పీరీల ప్రాంతంలో విజయవాడ నుంచి వరంగల్‌కు వస్తున్న పుష్‌పుల్ రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కాగా, రాత్రి నుంచి ఎంజీఎంలో ఉన్న తల్లి నవీన్ మొబైల్‌కు పలుమార్లు ఫోన్ చేసినా సమాధానం రాకపోవడంతో అదే రాత్రి రెడ్లవాడలోని పెద్ద కుమారుడికి ఫోన్ చేసి నవీన్ కనిపించడం లేదని చెప్పింది. ఇదిలా ఉండగా మంగళవారం రాత్రి 11.30 గంటల ప్రాంతంలో పుష్‌పుల్ లోకోపైలట్ ఇచ్చిన సమాచారం మేరకు హెడ్‌కానిస్టేబుల్ పి.రాజు సంఘటనా స్థలానికి వెళ్లాడని, అదే సమయంలో మృతుడి జేబులోని సెల్‌ఫోన్ మోగుతుండటంతో మాట్లాడగా నవీన్‌గా గుర్తించినట్లు సీఐ నరేష్ తెలిపారు. బుధవారం పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించి హెడ్‌కానిస్టేబుల్ రాజు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. నవీన్ తన గొంతులోని కణతిని క్యాన్సర్‌గా భావించి భయంతో ఆత్మహత్య చేసుకున్నట్లుగా భావిస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు.

వేద పాఠశాలను సందర్శించిన అధికారులు

వరంగల్ కల్చరల్, ఏప్రిల్ 3: వరంగల్‌లోని భద్రకాళి అమ్మవారి ఆలయ సమీపంలో గల వేద పాఠశాలను బుధవారం అధికారులు సందర్శించారు. పరిసరాలను పరిశీలించారు. ఆలయ అభివృద్ధి కార్యక్రమాల నేపథ్యంలో అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నారు. కార్యక్రమంలో కుడా అధికారులు అజిత్‌రెడ్డి, ఆలయ ఈవో శేష భారతి, సూపరింటెండెంట్ అద్దంకి విజయ్‌కుమార్, డీఈలు, ఏఈలు, ఇంజనీర్లు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధమైన బీఆర్ఎస్ నేతలు

వరంగల్ సిటీ, ఏప్రిల్ 3 : వరంగల్ తూర్పు నియోజకవర్గానికి చెందిన మాజీ ఎమ్మెల్యే దొనేపూడి రమేష్ బాబు, కుడా మాజీ చైర్మన్‌లు హరిహర ప్రసాద్, మూగ రాంమోహన్‌రావు, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోల నటరాజ్‌లు కొండా దంపతుల ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధమయ్యారు. ఈ మేరకు బుధవారం అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు దంపతులతో చర్చలు జరిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అపాయింట్‌మెంట్ తీసుకున్నాక కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పించేందుకు కొండా దంపతులు నిర్ణయం తీసుకున్నారు.

ఉద్యోగం రాలేదని వ్యక్తి ఆత్మహత్య



అశోక్ (ఫైల్)

వరంగల్ సిటీ, ఏప్రిల్ 3: నగరంలోని 14వ డివిజన్ ఏనుమాముల ఎన్టీఆర్ నగర్‌కు చెందిన సారెకొక్కు అశోక్ (32) అనే వ్యక్తి పీజీ చేశాడు. కానిస్టేబుల్ ఉద్యోగం కోసం పరీక్ష రాయగా, ఇటీవల వెలుబడిన ఫలితాల్లో ఎంపిక కాకపోవడంతో జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాల్లోకి వెళితే.. ఎన్టీఆర్ నగర్‌లో నివాసముండే యేసు-శోభ దంపతులకు ముగ్గురు కుమారులు ఉన్నారు. యేసు చనిపోగా, శోభ కూలిపని చేస్తుంది. అశోక్‌కు వివాహం కాగా, ఇద్దరు పిల్లలు. అశోక్‌కు చిన్నప్పటి నుంచి ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగం తెచ్చుకోవాలని అనుకునేవాడు. చిన్నచిన్న పనులు చేసుకుంటూ పోస్టు గ్రాడ్యుయేషన్ చేసి ఒకపక్క ఎంట్రెన్స్‌లు రాస్తూనే కుటుంబాన్ని పోషించుకునేవాడు. కోచింగ్‌ల కోసం అప్పులు సైతం చేసి పరీక్షలు రాశాడు. ఇటీవల కానిస్టేబుల్ ఉద్యోగం కోసం పరీక్ష రాసి స్వల్ప మార్కుల తేడాతో ఉద్యోగం రాకుండా పోయింది. మరోపక్క ఆర్థిక ఇబ్బందులు తలెత్తాయి. దీంతో జీవితంపై విరక్తి కలిగి ఇంట్లో ఎవరూలేని సమయంలో బుధవారం ఉదయం ఉరివేసుకుని చనిపోయాడు. చుట్టుపక్కల వారు గమనించి ఇంట్లోకి వెళ్లి ఎంజీఎం తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఈ సమాచారం అందుకున్న ఏనుమాముల పోలీసులు భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కేంద్రంలో మళ్లీ బీజేపీదే అధికారం

- వరంగల్ ఎంపీ అభ్యర్థి అరూరి రమేష్



సమావేశంలో మాట్లాడుతున్న అరూరి రమేష్

గీసుగొండ, ఏప్రిల్ 3 : కేంద్రంలో మళ్లీ బీజేపీ ప్రభుత్వమే అధికారంలోకి వచ్చి మూడవసారి మోదీ ప్రధానమంత్రిగా హ్యాట్రిక్ సాధిస్తారని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ వరంగల్ పార్లమెంటు అభ్యర్థి అరూరి రమేష్ అన్నారు. మండలంలోని ధర్మారం వద్ద గల పార్టీ జిల్లా కార్యాలయంలో దామెర, ఆత్మకూరు మండలాల పార్టీ కార్యకర్తల పార్లమెంటు ఎన్నికల సన్నాహక సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ వరంగల్ పార్లమెంటు స్థానాన్ని అధిక మెజారిటీతో బీజేపీని గెలిపించి మోదీకి కానుకగా ఇవ్వాలని పిలుపునిచ్చారు. బీజేపీ మళ్లీ గెలుస్తుందని ప్రతిపక్ష నాయకులు కూడా బహిరంగంగానే అంటున్నారని చెప్పారు. పరకాల నియోజకవర్గం ఒకప్పుడు బీజేపీకి కంచుకోటగానే ఉందని ఆయన గుర్తుచేశారు. సమావేశంలో పార్టీ పార్లమెంటు ప్రభారి మురళీధర్‌గౌడ్, హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, రాష్ట్ర నాయకులు డాక్టర్ కాళీప్రసాద్, సత్యనారాయణ, గురుప్రసాద్, రాజవీరు, జితేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ముస్లింలకు ఇఫ్తార్ విందు

రాయపర్తి, ఏప్రిల్ 3 : మండల కేంద్రంలోని జామా మసీదులో బుధవారం సాయంత్రం ఉపవాస దీక్షలో ఉన్న ముస్లింలకు కేఎస్ఆర్ఆర్ కన్‌స్ట్రక్షన్స్ అధినేత శ్రీనివాస్‌రెడ్డి ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ సందర్భంగా ముస్లింలు మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేసి విందులో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రతీకైన రంజాన్ పండుగను పురస్కరించుకుని ఇఫ్తార్ విందు ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో హుస్సేన్, అక్బర్, అఫ్సర్, మొహినుద్దీన్, అశ్రఫ్ పాషా, ఎండీ నయీం తదితరులు పాల్గొన్నారు.

ఇంటి పన్నుపై 5 శాతం తగ్గింపు

వర్ధన్నపేట రూరల్, ఏప్రిల్ 3 : 2024-25 సంవత్సరానికి సంబంధించిన ఇంటి పన్నును చెల్లించిన వారికి ప్రభుత్వం 5 శాతం తగ్గింపు చేస్తున్నట్లు వర్ధన్నపేట మునిసిపాలిటీ కమిషనర్ ఇజోనా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 31 వరకు పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్‌లో బంగారు పతకం

• కావ్యశ్రీని అభినందించిన డీఈవో వాసంతి



కావ్యశ్రీని సన్మానిస్తున్న డీఈవో వాసంతి

దుగ్గొండి, ఏప్రిల్ 3 : జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ క్రీడలో బంగారు పతకం పొందిన విద్యార్థిని జనగాం కావ్యశ్రీని బుధవారం జిల్లా విద్యాధికారి డి.వాసంతి అభినందించారు. మండలంలోని మల్లంపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జనగాం కావ్యశ్రీ 8వ తరగతి చదువుతుంది. గత నెల 29 నుంచి ఈ నెల 1వ వరకు మహారాష్ట్రలో జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ ఛాంపియన్ షిప్ 36వ సబ్ జూనియర్ క్రీడలు నిర్వహించగా కావ్యశ్రీ రాష్ట్ర బాలికల జట్టులో పాల్గొని ప్రతిభ చూపి గోల్డ్‌మెడల్ సాధించగా, డీఈవో ఘనంగా సన్మానం చేశారు. పీఈటీ వీరగోని స్వప్నతో పాటు ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో సాఫ్ట్‌బాల్ జిల్లా కార్యదర్శి పుజారి అశోక్‌బాబు, పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు ఈదునూరి రవీందర్ రెడ్డి, సాఫ్ట్‌బాల్ జిల్లా చైర్మన్ డాక్టర్ పిల్లి సాంబశివరావు, హెచ్‌ఎం భద్రమ్మ, ఉమ్మడి జిల్లా ప్రెసిడెంట్ వీరగోని రాజ్‌కుమార్, ఉమ్మడి జిల్లా కార్యదర్శి తాటెబెటి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

దుగ్గొండి, ఏప్రిల్ 3 : ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వి నియోగం చేసుకొని పండించిన పంటను ప్రభుత్వం మద్ద తు ధరకు అమ్ముకోవాలని డీఆర్‌డీఏ ఐకేపీ అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ గుజ్జుల రాజ్‌కుమార్ అన్నారు. మండలంలోని ముద్దునూర్ గ్రామంలోశ్రీరామ గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం గొనుగోలు కేంద్రంను బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో మండల సమైక్య అధ్యక్షు రాలు అన్నారపు లలిత, సీసీ బాబు, విఏవో రమ, గ్రామ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

• చెన్నారావుపేట : మండలంలోని కోనాపురంలో ఐకేపీ ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏపీఎం ఈశ్వర్ ప్రారంభించి మాట్లాడారు.కార్యక్రమంలో సీసీలు కుసుమ శ్రీలత, కట్టయ్య, నిర్వాహకులు రమ, రజిత, సుజాత, షైమ పాల్గొన్నారు.

• రాయపర్తి : మండలంలోని ఆయా గ్రామాల్లో 18 ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో కిషన్, ఏపీఎం కిరణ్‌కుమార్, ఏవో వీరభద్రం ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో సీసీలు దేవేంద్ర, పావని, అనిత, యాదగిరి, వీవోఏలు యాకలక్ష్మి, వెంకన్న, విజయకుమారి, యాకయ్య పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో డ్రైవర్‌కు గాయాలు



గాయపడ్డ అనిల్

వర్ధన్నపేట రూరల్, ఏప్రిల్ 3 : పట్టణ శివారులోని వరంగ ల్ ఖమ్మం జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆటో డ్రైవర్‌కు గాయాలైన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. వర్ధన్నపేటకు చెందిన నల్లబోతుల అనిల్ తన ట్రాలీ ఆటోలో సిమెంట్ బస్తాలు డీసీ తండావద్ద వేసి తిరిగి వస్తుండగా ఆటో ముందు తొర్రూరు నుంచి వరంగల్ వైపు లారీ వెళ్తోంది. ఈ తరుణంలో లారీ స్పీడ్ బ్రేకర్ల వద్ద ఒక్కసారిగా బ్రేకు వేయడంతో వెనుక ఉన్న ఆటో లారీని ఢీ కొట్టిం ది. దీంతో ట్రాలీ ఆటో అద్దం పగలడంతో పాటు డ్రైవర్ తలకు స్వల్ప గాయాలు కాగా, స్థానికులు వెంటనే ఆస్పత్రికి తరలించారు.

సపాట మిర్చికి తీవ్ర నష్టం



దెబ్బతిన్న మిర్చి పంటను ట్రాక్టర్‌తో దున్నేస్తున్న రైతు సురేష్

పంటకు ఆశించిన ఎర్ర, తెల్ల నల్లి పురుగు

పరిశీలించని వ్యవసాయ, హార్టికల్చర్ అధికారులు

ప్రభుత్వం ఆదుకోవాలని రైతుల వేడుకోలు

నల్లబెల్లి, ఏప్రిల్ 3: సాంప్రదాయ పంటకు పెట్టింది పేరుగా సపాట మిర్చి పంట పేరుగాచ్చింది. గత 40 ఏండ్లకు పైగా సపాట మిర్చి పంటను రైతులు పండిస్తున్నారు. వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని రంగాపురం, రేలకుంట, నందిగామ, ముచ్చింపుల, బోల్లోనిపల్లిలలో ప్రధానంగా ఈ బెల్ట్ గ్రామాల్లో సపాట మిర్చి పంటను రైతులు పండిస్తారు. ఈ సపాట మిర్చి పంటను గతంలో రైతులు వరంగల్ సపాట మిర్చి పేరుతో ఇతర రాష్ట్రాలైన మహారాష్ట్ర, అహ్మదాబాద్, గుజరాత్, సూరత్, పూణెలల్లో అమ్మేవారు. అంతా పేరు ప్రఖ్యాతి గాంచిన సపాట మిర్చి పంట గత నాలుగేళ్ల నుంచి ఎర్ర, తెల్ల నల్లి పురుగు ప్రభావంతో పంట పూర్తి దెబ్బతింటోంది. దీంతో రైతులు మొర పెట్టుకున్న క్షేత్ర స్థాయిలో వ్యవసాయ, హార్టికల్చర్ అధికారులు పంటను పరిశీలించడం కరువైంది. ప్రజాప్రతినిధులకు పట్టింపు లేదు.

పెట్టుబడి కూడా వస్తలేదు..



దెబ్బతిన్న పంటను చూపిస్తున్న రైతు మాసంపెల్లి శంకర్‌రావు

సపాట మిర్చి పంట వేసిన రైతులు ప్రస్తుతం పెట్టుబడి కూడా వస్తాలేదని ఆవేదన చెందుతున్నారు. గతంలో సపాట మిర్చి పంట ఎకరానికి 20 నుంచి 25క్వింటాళ్ల వరకు పండేది. అప్పట్లో మార్కెట్ ధర కూడా క్వింటాకు రూ.80వేల నుంచి రూ.90వేల వరకు పలికేది. నేడు ఎర్ర, తెల్ల నల్లి పురుగు చేయబట్టి పంట పూర్తిగా దెబ్బతింటుంది. రైతులు ధరకల్లా పురుగుల మం దులు ఎన్ని కొట్టినా పురుగు చావలేదు. పైగా రైతుకు అధిక పెట్టుబడి అయింది. ఎకరానికి 2 నుంచి 3 క్వింటాళ్ల మాత్రమే పంట చేతికొచ్చింది. దీనికి తోడు మార్కెట్‌లో ప్రస్తుతం క్వింటాకు రూ. 20 వేల నుంచి రూ.30 వేల వరకు మాత్రమే ధర పలుకుతుంది. దీంతో రైతులు పంటకు పెట్టిన పెట్టుబడి కూడా రావడం లేదని కన్నీళ్లతో దిగులు చెందుతున్నారు. సపాట మిర్చి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

సపాట మిర్చి పంటను కాపాడాలి

సాంప్రదాయ సపాట మిర్చి పంటను వ్యవసాయ, హార్టికల్చర్ శాస్త్రవేత్తలు కాపాడాలి. రైతులు పంటలో నారు పోసినప్పటి నుంచి పంట చేతికి వచ్చే వరకు హార్టికల్చర్ అధికారులు పర్యవేక్షణ కొనసాగాలి. కంటితుడుపు పర్యవేక్షణ చేసేవారేని రైతుల ఆవేదన. రైతులు సాంప్రదాయ సపాట విత్తనాన్ని కాపాడే క్రమంలో వ్యవసాయ, హార్టికల్చర్ అధికారుల, శాస్త్రవేత్తల సహకారం ఉండాలి. ఇప్పటికైనా అత్యంత వేగంగా సపాట మిర్చి పంట బెల్ట్ ఏరియాను పరిశీలించి, ఎర్ర, తెల్ల నల్లి పురుగు నివారణకు త్వరగా మందు కనిపెట్టాలని రైతులు కోరారు. అప్పుడే సాంప్రదాయ సపాట మిర్చి పంట బతుకుతుందని వేడుకున్నారు.

రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

చీకటి ప్రకాష్, రంగాపురం



సపాట మిర్చి పంటను ఎర్ర, తెల్ల నల్లి పురుగు పట్టి పీడిస్తోంది. దీంతో పంట పూర్తిగా దెబ్బతింటుంది. నేను 4 ఎకరాలు సపాట మిర్చి పంటను వేశాను. రూ. 3 లక్షల వరకు పెట్టుబడి అయింది. ఎర్ర, తెల్ల నల్లి పురుగుతో పంట పూర్తిగా దెబ్బతిన్నది. పంట పెట్టుబడితో పాటు 6 నెలల శ్రమ కూడా వృధా అయింది. సపాట పంట బెల్ట్‌ను వ్యవసాయ, హార్టికల్చర్ అధికారులు, శాస్త్రవేత్తలు సమగ్ర పరిశీలన చేసి, పురుగుకు విరుగుడు మందు త్వరగా కనిపెట్టాలి. దెబ్బతిన్న మిర్చి పంటలను గుర్తించి రైతులకు ప్రభుత్వం పంట నష్టపరిహారంను అందించాలి.

సహజ ఎరువులనే వాడాలి

జ్యోతి, హార్టికల్చర్ అధికారి



రైతులు సహజ ఎరువులనే వాడాలి. వేప, పుశువుల ఎరువును ఎక్కువగా వాడాలి. వీటితో భూమికి బలం. రైతులు పంట మార్పిడి చేయాలి. పురుగుల మందులు ఎక్కువగా కొటొద్దు. భూమిలోని మెరుగైన సారం దెబ్బతింటుంది. పంట చుట్టూ రక్షణ వలయంగా జొన్న పంటను వేయాలి. సహజ సిద్ధమైన ఎరువులు వాడటం వల్ల పంటకు రోగాలు దరిచేరవు. పంట మంచి దిగుబడి వస్తుంది. సహజ ఎరువులపై, పంటల అభివృద్ధిపై రైతులకు అవగాహన సదస్సులను ఏర్పాటు చేస్తాం. ఈ సదస్సును రైతులు సద్వినియోగం చేసుకోవాలి.

తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలి

• అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించాలి

• సమీక్షలో కలెక్టర్ ప్రావీణ్య



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రావీణ్య

వరంగల్ కలెక్టరేట్, ఏప్రిల్ 3 : వేసవిలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా సమృద్ధిగా నీటి సరఫరా జరిగేలా ప్రణాళికాబద్ధంగా పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలిసి మండలాల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ఇంజనీరింగ్, సంబంధిత శాఖల అధికారులతో నీటి సరఫరాపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ పక్కా ప్రణాళికతో నీటి ఇబ్బందులను అధిగమించాలని సూచించారు. మిషన్ భగీరథతో పాటు ప్రత్యామ్నాయ నీటి వనరులను సిద్ధంచేసి వాటికి అవసరమైన మరమ్మతులు చేయాలని సూచించారు. స్థానికంగా ఉన్న నీటి వనరులు, బోరు బావులను తక్షణమే మరమ్మతులు చేయించాలన్నారు. జిల్లాలోని నర్సంపేట, వర్ధ న్నపేట మునిసిపాలిటీలు, మండలాల వారీగా తాగునీటి సరఫరాపై ప్రణాళికలను అడిగి తెలుసు కున్నారు. గ్రామాల్లో, పట్టణాల్లోనూ చివరి నివాస ప్రాంతం వరకు నీరుచేరేలా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో తాగునీటి సరఫరా పర్యవేక్షణ కోసం ప్రభుత్వం రాష్ట్ర వ్యవసాయశాఖ సంచాలకులు బి. గోపిని నియమించినట్లు కలెక్టర్ తెలిపారు. సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో ప్రతి రోజు పర్యటిస్తూ నీటి సమస్యను గుర్తించి ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. సమావేశంలో జడ్పీ సీఈవో రాంరెడ్డి, డీపీవో కల్పన, డీఆర్‌డీవో కౌసల్యాదేవి, మండల ప్రత్యేక అధికారులు, పీఆర్ ఈఈ, మిషన్ భగీరథ ఈఈలు, మునిసిపల్ కమిషనర్లు, ఆర్‌డబ్ల్యూఎస్, పబ్లిక్ హెల్త్, ఎంపీవోలు, పంచాయతీ, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

సర్వేలైన్ టీం విస్తృత తనిఖీలు

వర్ధన్నపేట రూరల్, ఏప్రిల్ 3 : ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్న సందర్భంగా పట్టణంలో మంగళవారం రాత్రి వీడియో సర్వే లైన్స్ టీం బృందం అంబేడ్కర్ సెంటర్‌లోని వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై పలు వాహనాలను విస్తృతంగా తనిఖీచేశారు.టీం అధికారి, ఏవో రాంనర్సయ్య మాట్లాడుతూ ఎన్నికల అధికారుల ఆదేశాల మేరకు సర్వే లైన్ టీం బృందం సీసీ కెమెరాను ఏర్పాటు చేసుకుని ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. సీ విజిల్ యాప్ ద్వారా వచ్చిన ఫిర్యాదుల పట్ల సైతం తక్షణమే స్పందించి వెళ్తున్నామని తెలిపారు. పార్లమెంటు ఎన్నికల సందర్భంగా అభ్యర్థుల ప్రచారాలు, సమావేశాలు, ర్యాలీలు, మద్యం, నగదు తరలింపుపై పటిష్ట నిఘా ఏర్పాటు చేసినట్లు స్పష్టం చేశారు.

విద్యార్థి అదృశ్యం



చెన్నారావుపేట, ఏప్రిల్ 3 : మండల కేంద్రంలో ఓ ప్రైవేట్ పాఠశాలలో 8వ తరగతి చదువుచున్న విద్యార్థి అదృశ్యమైన సంఘటన బుధవారం చోటు చేసుకొంది.. ఎస్సై అరుణ్ కథనం ప్రకారం మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలోని మూడు గుడిసెల తండాకు చెందిన బోడ వెంకన్న కుమారుడు గణేష్ మండల కేంద్రంలోని సిద్దార్థ గురుకులంలో 8వ తరగతి చదువుచున్నాడు.గత నెల 29న ఇంటికి తీసుకొనిపోయి ఈ నెల 1న గణేష్ బంధువు గురుకులంలో చేర్పించారు. ఈ నెల 2న గురుకులంలో విద్యార్థి గణేష్ కని పించడం లేదని ఫోన్‌లో పాఠశాల యాజమాన్యం గణేష్ తండ్రి వెంకన్నకు తెలుపగా, నర్సంపేటలోని బంధువుల ఇళ్లల్లో వెతికినప్పటికీ గణేష్ ఆచూకి దొరకలేదు. దీంతో గణేష్ తండ్రి వెంకన్న బుధవారం ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

చలివేంద్రం ప్రారంభం

చెన్నారావుపేట, ఏప్రిల్ 3 : మండలంలోని లింగగిరిలో గ్రామస్థుల ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయం దగ్గర చలివేంద్రాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యదర్శి శ్యామ్ మాట్లాడుతూ వేసవి కాలంలో తాగునీటిని బాట సారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

బీసీ కార్పొరేషన్ చైర్మన్‌ను కలిసిన నాయకులు

నర్సంపేట టౌన్, ఏప్రిల్ 3 : తెలంగాణ రాష్ట్ర బీసీ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్‌గౌడ్‌ను తెలంగాణ వడ్డెర సంఘం నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సంఘం ముఖ్య నాయకుడు కాంగ్రెస్ పార్టీ ఓబీసీ జిల్లాఅధ్యక్షుడు ఒర్సు తిరుపతి, బొంత మురళి, దారంగుల ముత్తయ్యలు చైర్మన్ శ్రీకాంత్‌గౌడ్‌ను కలిసి వడ్డెర కులస్తుల సమస్యలను, జీవనస్థితిగతులను వివరించారు. వడ్డెరులను ఎస్టీ జాబితాలో చేర్చాలని, రాజకీయంగా గుర్తించాలని,కార్పొరేషన్ రుణాలు అందించి ఆదుకోవాలన్నారు.

మతోన్మాద బీజేపీని ఓడించాలి



సమావేశంలో మాట్లాడుతున్న సూడి కృష్ణారెడ్డి

నర్సంపేట, ఏప్రిల్ 3 : పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద బీజేపీని ఓడించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు సూడి కృష్ణారెడ్డి ప్రజలకు, పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. పట్టణంలోని కాకతీయనగర్‌లో గుడిసెలు వేసి నాలుగేళ్ళు అవుతున్న సందర్భంగా వార్షికోత్సవ సమావేశాన్ని సీపీఎం పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్ అధ్యక్షతన నిర్వహించారు. కృష్ణారెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చి 10ఏళ్ళు పూర్తయినప్పటికీ వ్యవసాయ కార్మికులు, దళితులు, పేదలు, నిరుద్యోగుల సమస్యలను, సంక్షేమాన్నివిస్మరించిందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు అప్పనంగా అప్పజెప్పడానికి ప్రైవేటీకరణ చేసేందుకు బీజేపీ పూనుకుందన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి చింత మల్లరంగయ్య మాట్లాడుతూ గుడిసె వాసులకు పట్టాలు అందించి, ఇండ్ల నిర్మా ణానికి రూ.5లక్షల చొప్పున నిధులు మంజూరీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఎం నాయకులు ఈ.బాబు, కె.కుమారస్వామి, బి.సాంబశివ పాల్గొన్నారు.

బీజేపీకి గుణపాఠం చెప్పాలి



సమావేశంలో మాట్లాడుతున్న గాదెగోని రవి

నర్సంపేట, ఏప్రిల్ 3 : పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి గుణపాఠంచెప్పాలని ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కార్యదర్శి గాదెగోని రవి పిలుపు నిచ్చారు. పట్టణంలోని ఓంకార్ భవనలో బుధవారం జిల్లా స్థాయిసమావేశం కుసుంబ బాబు రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలకవర్గ పార్టీలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు సరైన రాజకీయ విధానం రూపొందించి అమలుచేయక పోవడంతో బలహీనపడిందన్నారు.దీంతో దేశంలో అసమానతలు, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలపై దాడులు పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. వరంగల్, మహబూబాబాద్ పార్లమెంట్ స్థానాల నుంచి పోటీచేస్తున్న బహుజనలెఫ్ట్ ఫ్రంట్, ఎంసీపీఐయూ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంసీపీఐ(యూ) కేంద్రకమిటీ సభ్యుడు గోనె కుమారస్వామి, జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేశ్, సహాయకార్యదర్శి నర్ర ప్రతాప్, నాగెల్లి కొమురయ్య, కన్నం వెంకన్న, వంగల రాగసుధ, సంధ్య పాల్గొన్నారు.

గురిజాలలో వివాహిత అదృశ్యం



బండారి పద్మ

చెన్నారావుపేట, ఏప్రిల్ 3 : మండలంలోని గురిజాల గ్రామానికి చెందిన 58ఏళ్ల వివాహిత బండారి పద్మ అదృశ్యమైనట్లు ఎస్సై గూడ అరుణ్‌కుమార్ బుధవారం తెలిపారు. వివరాలిలా ఉన్నాయి. ఇదే గ్రామానికి చెందిన బండారి పద్మ తన భర్త వెంకటేశ్వర్లుతో ఈ నెల 2వ తేదిన గొడవ పడింది. అదే రోజు ఇంట్లో ఎవరికి చెప్పకుండానే వెళ్లిపోయింది. దీంతో కుటుంబ సభ్యులు కలిసి బంధువుల ఇండ్లల్లో వెతికినా ఆమె ఆచూకి లభ్యం కాలేదు. కుమారుడు గోపి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

ఉన్నత విద్యతోనే గౌరవం

నెక్కొండ, ఏప్రిల్ 3 : సమాజంలో ప్రతి ఒక్కరికి విద్యతోటే గౌరవం లభిస్తుందని మండలంలోని పనికర ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి. సత్యనారాయణ అన్నారు. బుధవారం పాఠశాలలో స్వయంపరిపాలన దినోత్సవాన్ని జరిపారు. స్వయంపాలన ఎంఈవోగా ఆర్.రాము, హెడ్మాస్టర్‌గా బి.మేఘన, ఉపాధ్యాయులుగా బి.స్వాతి, అయేషా, సిద్దిక, పావని, బి.రుషి, సీహెచ్. హ్యాపీలు నటించారు. ఉత్తమ విద్యాబోధన చేసిన విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో మాజీ ఎస్ఎంసీ చైర్మన్ బండారు యాకయ్య, పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యుడు పింగిళి మోహన్‌రెడ్డి,ఉపాధ్యాయులు పి.అనిత, డి.సుకన్య, పి.శ్రీధర్, కె.వెంకటేశ్వర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యం

వర్ధన్నపేట రూరల్, ఏప్రిల్ 3 : కాంగ్రెస్ పార్టీని గ్రామీణ ప్రాంతాల్లో సైతం పటిష్టంగా బలోపేతం చేయడమే లక్ష్యమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ తెలిపారు. బుధవారం వర్ధన్నపేటలో మండలంలోని నల్లబెల్లి గ్రామ అధ్యక్షుడు దిలీప్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేండ్లుగా ఇతర పార్టీలు ప్రలోభాలకు గురిచేసినా కాంగ్రెస్ పార్టీనే నమ్ముకుని పని చేశానని, తనపై నమ్మకంతో మండల అధ్యక్ష పదవి ఇచ్చి నందుకు ధన్యవాదాలు తెలిపారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు నాయకత్వంలో ఎంపీ ఎన్నికల్లో మంచి మెజార్టీ వచ్చేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు పోశాల వెంకన్న, ఎస్సీ సెల్ అధ్యక్షుడు మల్లెపాక సమ్మయ్యజక్కి గోపాల్, మల్యాల దేవేందర్, బిర్రు చంద్రయ్య, బిర్రు సురేష్, మరుపట్ల ప్రశాంత్, మేర ప్రభాకర్, యాదగిరి, అమృతం రావు, ఆరెల్లి నాగరాజు, బాబు, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

అంతరాయాల్లేని విద్యుత్ సరఫరా ఉండాలి



మాట్లాడుతున్న సీఎండీ వరుణ్‌రెడ్డి

హనుమకొండ టౌన్, ఏప్రిల్ 3 : అంతరాయం లేని విద్యుత్ సరఫరాను ఎప్పటిలాగే నిరంతరం కొనసాగించాలని టీఎస్ ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి అధికారులకు సూచించారు. బుధవారం నక్కలగుట్టలోని ఎన్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో కంపెనీ పరిధిలోని 16 జిల్లాల ఎస్ఈ, ఎస్ఏఓ, డీఈలతో సీఎండీ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 132 కేవీ సబ్‌స్టేషన్ పనులు పూర్తి చేయాలన్నారు. ట్రిప్పింగ్స్, బ్రేక్‌డౌన్స్ తగ్గించాలన్నారు. ట్రాన్స్‌ఫార్మర్లు వైఫల్యాలు చెందకుండా ఎర్తింగ్, ఓవర్ లోడ్ కాకుండా ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేసుకోవాలన్నారు. విద్యుత్ ప్రమాదాలు చోటు చేసుకొకుండా సత్వర చర్యలు తీసుకోవాలని, జీరో ప్రమాద సర్కిల్స్‌కు అవార్డులు ప్రకటిస్తామన్నారు. బిల్లుల చెల్లింపులు ఆన్‌లైన్ ద్వారా జరిగే విధంగా వినియోగదారులకు అవగాహన కల్పించాలన్నారు. బిల్లింగ్ ప్రక్రియ ప్రతీ నెల వరకు ముగించాలన్నారు. మెరుగైన విద్యుత్ సరఫరాతో వినియోగదారుల మన్ననలు పొందాలన్నారు. ఈ సమావేశంలో ఇన్‌చార్జి డైరెక్టర్స్ అశోక్‌కుమార్, సదర్‌లాల్, మోహన్‌రావు, తిరుపతిరెడ్డి, సిజియంలు మధుసూదన్, ప్రభాకర్, రాజు చౌహాన్, కిషన్, అశోక్, రవీంద్రనాద్, కె.ఎన్.గుట్ట పాల్గొన్నారు.

భారీ మెజారిటీతో గెలిపించాలి

• బీజేపీ ఎంపీ అభ్యర్థి సీతారాంనాయక్



బీజేపీలో చేరిన వారితో సీతారాంనాయక్, ధర్మారావు, గంట రవి, మోహన్‌రావు తదితరులు

నర్సంపేట, ఏప్రిల్ 3 : త్వరలో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో నర్సంపేట నియోజకవర్గం నుంచి భారీ మెజారిటీ అందించి తనను గెలిపించాలని మహబూబాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి అజ్మీర సీతారాం నాయక్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పట్టణంలోని సిటిజన్స్‌క్లబ్ ఫంక్షన్‌హాల్‌లో బుధవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీలో చేరిన వివిధ పార్టీలకు చెందిన వారికి ఆయన పార్టీ కండువాకప్పి బీజేపీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సీతారాంనాయక్ మాట్లాడుతూ ప్రజలకు సేవచేసే భాగ్యాన్ని కల్పించేందుకు పార్టీ అధిష్ఠానం మహబూబాబాద్ పార్టీ అభ్యర్థిగా పోటీచేసే అవకాశం కల్పించడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. పార్టీ నాయకులను కంటికి రెప్పలా కాపాడుకుంటానని, తన గెలుపు కోసం కార్యకర్తలు, నాయకులు సైనికుల్లా కృషి చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్, రాష్ట్ర పొలిటికల్ ఇన్‌చార్జి గరికపాటి మోహన్‌రావు, కాకతీయ క్లస్టర్ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు మాట్లాడుతూ గత పదేళ్ళుగా దేశాభివృద్ధికి కృషిచేస్తూ అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిన ప్రధాని నరేంద్రమోదీని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. సంక్షేమ పథకాలు పొందిన లబ్ధిదారులను, ప్రజలను కలిసి మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి సీతారాంనాయక్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. కార్య క్రమంలో పార్లమెంట్ కో-కన్వీనర్ కట్ల రాంచందర్‌రెడ్డి, అసెంబ్లీ ప్రభారి చందుపట్ల సత్యపాల్ రెడ్డి, నియోజకవర్గ చేరికల కమిటీ కన్వీనర్ గోగుల రాణా ప్రతాప్‌రెడి, జిల్లా ఉపాధ్యక్షుడు కంభంపాటి ప్రతాప్, జిల్లా కార్యదర్శి రేసు శ్రీనివాస్, నియోజకవర్గ కన్వీనర్ వడ్డెపెల్లి నర్సింహరాములు, మాజీ జిల్లా అధ్యక్షుడు ఎడ్ల అశోక్ రెడ్డి, బీజేపీ పట్టణ అధ్యక్షుడు శీలం రాంబాబు, కౌన్సిలర్ జుర్రురాజు పాల్గొన్నారు.

గ్రామ స్థాయిలో బీజేపీని బలోపేతం చేయాలి

నల్లబెల్లి, ఏప్రిల్ 3 : గ్రామస్థాయిలో బీజేపీని బలోపేతం చేయాలని డివిజన్, మండల నాయకులను పార్టీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ ఆదేశించారు. బుధవారం మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వ పథకాలను లబ్ధిపొందిన ప్రజలను కలిశారు. అనంతరం బీజేపీ పార్టీలో జిల్లా అధ్యక్షుడి సమక్షంలో మాజీ వార్డు మెంబర్ సుధాగాని ప్రదీప్‌తో పాటు, రుద్రగూడెం గ్రామానికి చెందిన వక్కల సమ్మయ్య పార్టీలో చేశారు. గంట రవికుమార్ మాట్లాడుతూ.. మరోసారి మోదీ ప్రభుత్వానికి ప్రజలు పట్టం కట్టాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రజలకే అందిస్తామన్నారు. బీజేపీ కార్యకర్తలకు అండ దండగా ఎల్లప్పుడు అందుబాటులో ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు గోగుల రాణాప్రతాప్‌రెడ్డి, బొద్దిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, తడుక అశోక్‌గౌడ్, వినయ్‌కుమార్, వినయ్‌గౌడ్, పెరుమాండ్ల కోటి, సుధాగాని ప్రమోద్, పాపయ్య, దేవేందర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ నిరసనలను ఖండిస్తున్నాం

• కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు వెంకటయ్య

వర్ధన్నపేట రూరల్, ఏప్రిల్ 3 : కాంగ్రెస్ పార్టీపై ఎమ్మార్పీఎస్ చేస్తున్న నిరసనలను ఖండిస్తున్నామని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు నరుకుడు వెంకటయ్య తెలిపారు. బుధవారం పట్టణంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ వరంగల్ ఎంపీ టికెట్ కడియం కావ్యను ఇవ్వడంపై ఎమ్మార్పీఎస్ నిరసనలు చేయడంలో మంద కృష్ణ స్వార్థపూరిత రాజకీయం అర్థమవుతోందన్నారు. బీజేపీకి లాభం చేకూర్చే విధంగా ఎమ్మార్పీఎస్ వ్యవహరిస్తోందని ఆరోపించారు. దళితుల పట్ల ఎమ్మార్పీఎస్‌కు చిత్తశుద్ధి ఉంటే కేసీఆర్ రాజ్యాంగాన్ని మళ్లీ రాయాలని, ఉత్తరప్రదేశ్‌లో అంబేడ్కర్ విగ్రహాలను, భవనాలను తొలగిస్తామన్నప్పుడు ఎందుకు ప్రశ్నించలేదన్నారు.ఎవరెన్నీ చేసిన కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని, కడియం కావ్య గెలుపు ఖాయమన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్సీ ఎల్ ప్రధాన కార్యదర్శి చిలుముల్ల భాస్కర్, మండల అధ్యక్షుడు సమ్మయ్య, దుబ్బ ఎల్లయ్య, చింత మురళీ తదితరులు పాల్గొన్నారు.